# వాస్తవం

డెయిలీ. కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

బుధవారం 25.03.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)


## లోక్‌సభ సీట్ల పెంపు..

543 ఎంపీ సీట్లు

2029లో 816 సీట్లుగా

సవరణ బిల్లు త్వరలోనే

పార్లమెంట్‌లోకి ప్రవేశం



2లో..

# చే జారుతోంది

## వలసవాదులతో అసలైన కాంగ్రెస్ ఆగం

కనుమరుగవుతోన్న కాంగ్రెస్‌వాదం

వలసవాదానికే పెద్ద పీట

వేం నరేందర్ రెడ్డికి ఉన్న అర్హత ఏంటి?

ఆయన ఏ పార్టీ నుంచి వచ్చిండు?

రాజ్యసభ్యత్వం ఎందుకు?

జీవన్ రెడ్డికి లేని అర్హత ఏంటి?

45 యేండ్లు కాంగ్రెస్‌లో ఉండటమే పాపమా?

ఒక్క జీవన్ రెడ్డే కాదు..లక్షలాది మంది నిఖార్సయిన నేతలు,కార్యకర్తలది ఇదే పరిస్థితి

కొంప ముంచనున్న ఫిరాయింపుల పర్వం

అధిష్టానం మేల్కోకపోతే ఆగమే

మళ్ళీ నేనే సీఎం అంటే ఎలా?

గెలుపు మంత్రం ఏదైనా రేవంత్‌లో ఉందా?

ఉంటే గడిచిన ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో ఒక్కరు గెలవలేదెందుకు?

నిజమైన కాంగ్రెస్ వాదులు,నేతలకు మొండిచేయి

ఫిరాయింపుదార్లకే పట్టం

రగిలిపోతున్న సొంత పార్టీ నేతలు

- జీవన్ రెడ్డి దారెటో?
- నేడే కాంగ్రెస్‌కు రాం..రాం
- కారెక్కుడా? కమలాన్ని పట్టుడా?

మంత్రివర్గంలో కొన్ని బెర్తులు ఖాళీగా ఉన్నాయి.ముఖ్యమైన కార్పొరేషన్ పదవులు ఖాళీగా ఉన్నాయి.అయినా జీవన్‌రెడ్డి వంటివారు గుర్తింపులో లేకుండా పోయారు.ఇదంతా ఒక్క జీవన్ రెడ్డికే పరిమితం కాదు. పార్టీకోసం వ్యయప్రయాసలకోర్చి పార్టీని అధికారంలోకి తీసుకరావడంలో కృషి చేసిన ఎందరో నేతలు,కార్యకర్తలు ఉన్నారు.అలాంటి వారందరిది ఇదే పరిస్థితి. పదవుల సంగతి ఎలా ఉన్నా నియోజకవర్గాల్లో ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికే పదవులు,గౌరవం దక్కుతున్నాయని అసలైన కాంగ్రెస్ వాదులు రగిలిపోతున్నారు.అధికారం ఎక్కడ ఉంటే అటువైపు కండువాలు మార్చే నేతలకే ఈ ప్రభుత్వంలో కూడా పెద్దపీట వేస్తున్నారనే వాదం కాంగ్రెస్ నేతలు,కార్యకర్తల్లో బలంగా పోయింది.ఈ పరిస్థితి ఇలానే కొనసాగితే వచ్చే ఎన్నికల్లో పార్టీకి దారుణ పరాభవం తప్పదనేది గత రాజకీయ పరిణామాలు చెబుతున్నాయి.



కె.ఆర్ ఉన్నమాట

11లో..

పీజీ మెడికల్ సీట్లపై

## సుప్రీంకోర్టు షాక్

కౌన్సిలింగ్ గడువును పొడిగించే ప్రసక్తే లేదు

స్పష్టం చేసిన అత్యున్నత న్యాయస్థానం

ఇప్పటికే ఏడు రౌండ్ల కౌన్సెలింగ్

ఇంతకంటే ఎక్కువ రౌండ్లు నిర్వహించడం సాధ్యం కాదు

కౌన్సెలింగ్ ప్రక్రియను నిరంతరాయంగా కొనసాగిస్తే విద్యా క్యాలెండర్ దెబ్బతింటుంది

ఇది వైద్య విద్య నాణ్యతపై ప్రభావం చూపుతుంది

ప్రతి సంవత్సరం కొన్ని సీట్లు మిగిలిపోవడం సహజమే

ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో అధిక ఫీజుల కారణంగా సీట్లు మిగిలిపోతాయి



10లో..

తెలుగు రాష్ట్రాల్లోని పీజీ వైద్య విద్యార్థులకు, ముఖ్యంగా మేనేజ్‌మెంట్ కోటా సీట్ల కోసం ఎదురుచూస్తున్న వారికి సుప్రీంకోర్టు తీర్పు పెద్ద షాక్‌గా మారింది. పీజీ వైద్య సీట్ల భర్తీకి సంబంధించి కౌన్సిలింగ్ గడువును పొడిగించే ప్రసక్తే లేదని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

ప్రధానమంత్రి మోదీకి

## ట్రంప్ ఫోన్

పశ్చిమాసియా పరిస్థితులపై చర్చించాం: మోదీ



10లో..

అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో ఫోనులో సంభాషించినట్టు ప్రధానమంత్రి మోదీ ట్వీట్ చేశారు. పశ్చిమాసియాలో పరిస్థితులపై తమ మధ్య ఉపయోగకరమైన చర్చ జరిగిందన్నారు. వీలైనంత త్వరలో ఉద్రికతలు తొలగేందుకు, శాంతి పునరుద్ధరణకు భారత్ మద్దతు ఉంటుందని తాను స్పష్టం చేసినట్టు పేర్కొన్నారు. హోర్ముజ్ జలసంధి తెరవడం, రక్షణ కల్పించడం, అందరికీ అందుబాటులోకి తేవడం యావత్ ప్రపంచానికి అవసరమని పేర్కొన్నారు.

## క్రైస్తవ మతాన్ని స్వీకరించిన ఎస్సీలకు

# ఆ హోదా దక్కదు

- హిందూ, సిక్కు, బౌద్ధ మతాలకు చెందిన దళితులు మాత్రమే షెడ్యూల్ కులాల కింద హోదా పొందేందుకు అర్హులు
- ఈ మూడు మతాలు కాకుండా మరో మతానికి మారితే ఎస్సీలకు ఆ హోదా ఉండదు
- దళిత వ్యక్తి ఎవరైనా క్రైస్తవ మతాన్ని స్వీకరిస్తే, అప్పుడు అది ఎస్సీ-ఎస్టీ చట్టాన్ని ఉల్లంఘించడమే
- సుప్రీంకోర్టు కీలక తీర్పు వెల్లడి

కులం హోదా అంశంలో మంగళవారం సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించింది. హిందూ, సిక్కు, బౌద్ధ మతాలకు చెందిన దళితులు మాత్రమే షెడ్యూల్ కులాల కింద హోదా పొందేందుకు అర్హులని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ మూడు మతాలు కాకుండా మరో మతానికి మారితే ఎస్సీలకు ఆ హోదా ఉండదని కోర్టు పేర్కొన్నది. క్రైస్తవ మతాన్ని స్వీకరించిన వారికి షెడ్యూల్ కులాల హోదా దక్కదని కోర్టు స్పష్టం చేసింది. అంటే ఓ దళిత వ్యక్తి ఎవరైనా క్రైస్తవ మతాన్ని స్వీకరిస్తే, అప్పుడు అది ఎస్సీ-ఎస్టీ చట్టాన్ని ఉల్లంఘించడమే అవుతుందని సుప్రీం పేర్కొన్నది.



10లో..

పశ్చిమాసియాలో పరిణామాలపై

## మోదీ అధ్యక్షతన నేడు అఖిలపక్ష సమావేశం

**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో తలెత్తిన పరిణామాలపై కేంద్ర ప్రభుత్వం నేడు(బుధవారం) అఖిలపక్ష సమావేశం నిర్వహించనుంది. బుధవారం సాయంత్రం 5 గంటలకు ఏర్పాటు చేయనున్న ఈ సమావేశానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షత వహించనున్నట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ సమావేశంలో రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ సైతం హాజరయ్యే అవకాశం ఉంది. ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం నాలుగో వారానికి చేరుకోవడం, ఆ ప్రభావం భారత్‌లో చమురు, గ్యాస్ పంపిణీపై పడుతుండటంపై పార్లమెంటులో సమగ్ర చర్చ జరగాలని విపక్షాలు పట్టుబడుతున్నాయి. ఈ నేపథ్యంలో యుద్ధ ప్రభావంతో దేశం ఎదుర్కొంటున్న సవాళ్లపై ప్రధానమంత్రి సోమ, మంగళవారం ఉభయసభల్లోనూ మాట్లాడారు. దీనికి ముందు విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, పెట్రోలియం శాఖ మంత్ర హర్దీప్ పురి సైతం లోక్‌సభ, రాజ్యసభలో ప్రకటనలు చేశారు. ఈ క్రమంలో పార్లమెంటులో చర్చకు మారుగా అఖిలపక్ష సమావేశం ఏర్పాటుకు కేంద్రం నిర్ణయం తీసుకుందని చెబుతున్నారు. పశ్చిమాసియాలో ఘర్షణల ప్రభావం ప్రపంచ దేశాలపై పడిందని ప్రధాని మోదీ తన ప్రసంగంలో పేర్కొన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో పాటు ప్రజల జీవితాలపై యుద్ధం ప్రభావం చూపుతోందన్నారు. భారత్ సైతం అసాధారణ సవాళ్లు



ఎదుర్కొంటోందని, యుద్ధ ప్రభావం దీర్ఘకాలం కొనసాగే పరిస్థితి కనిపిస్తోందని చెప్పారు. కరోనా సమయంలో ఇలాంటి సవాళ్లనే ఎదుర్కొన్నామని, ఇప్పుడు మళ్లీ అదే తరహా సవాళ్లను దేశ ప్రజలంతా కలిసి కట్టుగా ఎదుర్కోవాలని కోరారు. ఉద్రిక్తతలు తగ్గించడం, హోర్ముజ్ జలసంధిని తెరిపించడం ప్రభుత్వం ముందున్న లక్ష్యమని, చర్చలు, దౌత్యం ద్వారా పశ్చిమాసియాలో శాంతి నెలకొనాలని భారత్ కాంక్షిస్తోందని చెప్పారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం



వాస్తవం : తిరుమలగిరి

తిరుమలగిరి మండలం తొండ గ్రామం రైతు వేదికలో వ్యవసాయ సాంకేతి యాజమాన్య సంస్థ (ఆత్మ )ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి అవగాహనా కార్యక్రమానికి కెవికె గడ్డిపల్లి నుండి సైంటిస్టులు డాక్టర్ నరేష్ విచ్చేయటం జరిగినది. ఈ సందర్భంగా ఆయన నేచురల్ ఫామింగ్ గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, ఏఈఓ వెంకట్ రెడ్డి, ఎంపీ ఓ భీమ్ సింగ్, డిప్యూటీ తహసీల్దారు జాన్ మొహమ్మద్, గ్రామ సర్పంచ్ స్వాతి, రైతులు పాల్గొన్నారు.

## శ్రీ భీమేశ్వర స్వామిని దర్శించుకున్న విజిలెన్స్ ఎస్పీ



వాస్తవం : వేములవాడ

వేములవాడశ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామిని ఉమ్మడి కరీంనగర్ జిల్లా విజిలెన్స్ ఎస్పీ శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా మంగళవారం దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి కోడె మొక్కులుచెల్లించుకున్నారు. అనంతరం ఆలయ మండపంలో అర్చకులు, వేద పండితులు వారికి ఆశీర్వచనం అందజేశారు. ఆలయ ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవి స్వామివారి శేషవస్త్రం, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేద పండితులు, ఆలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం



వాస్తవం : ఇల్లంతకుంట

ఇల్లంతకుంటమండల కేంద్రంలోగత రెండు రోజుల క్రితం అనారోగ్య కారణాలతో మరణించిన చల్లూరి బాలవ్వ కుటుంబ సభ్యులను మండల గౌడ సంఘ సభ్యులు మంగళవారం పరామర్శించారు. జవహర్ పేట గ్రామానికి చెందిన ముత్యం బాలాగౌడ్ మరణించిన కుటుంబ సభ్యులు చల్లూరి భానుగౌడ్ కి 5 వేల రూపాయల నగదు అందించారు. బాలవ్వ మరణం బాధాకరం అన్నారు. కుటుంబానికి తీరని లోటని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు బాలాగౌడ్ మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలోమండ ల కన్వీనర్ రాజశేఖర్ గౌడ్, సాయిగౌడ్, భాస్కర్ గౌడ్, రాజయ్య గౌడ్, దేవేందర్ గౌడ్, ముంజ భాస్కర్ గౌడ్, అనిల్ గౌడ్ , అంజయ్య గౌడ్, ప్రదీప్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, సాయి గౌడ్, ముత్యం రాజు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి
### సమన్వయంతో విజయవంతం చేయాలి
### రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్





వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

మహనీయులు బాబు జగ్జీవన్ రామ్, బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఏప్రిల్ 5 న బాబు జగ్జీవన్ రామ్, ఏప్రిల్ 14 న భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించ నుండగా, ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం నిర్వహించగా ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. మహనీయులు బాబు జగ్జీవన్ రామ్, బిఆర్ అంబేద్కర్ భారత దేశ నిర్మాణంలో అందించిన విశేష సేవలను స్మరించుకునేందుకు ఏటా వారి జయంతి వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. మహనీయులు అందరి వారని పేర్కొన్నారు. ఆయా మహనీయుల జయంతి సందర్భంగా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ఉన్న వారి విగ్రహాల వద్ద పారిశుధ్య పనులు ప్రతి రోజూ చేయించాలని సూచించారు. వేడుకలకు ఆయా శాఖల అధికారులు హాజరు కావాలని ఆదేశించారు. ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో జయంతి వేడుకలకు ఘనమైన ఏర్పాట్లు చేసి విజయవంతం చేయాలని సూచించారు. సెస్ అధికారులు విద్యుత్ సరఫరాలో ఇబ్బంది లేకుండా చూడాలని, జిల్లా వైద్యాధికారి వైద్యులు, సిబ్బందితో శిబిరం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ విద్యార్థుల హాస్టల్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, అన్ని రెసిడెన్షియల్, హాస్టల్ లలో గీజర్ సదుపాయం కల్పించామని తెలిపారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, సౌకర్యాల పరిశీలనకు అన్ని రెసిడెన్షియల్, హాస్టల్స్, స్కూళ్లకు మండల, జిల్లా స్థాయి అధికారులను నియమించామని పేర్కొన్నారు. అనంతరం వివిధ సంఘాల ప్రతినిధులు పలు అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఏఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న, జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్ రజిత, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు,పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల సహా ఆచార్యులు జగన్నాథం నర్సయ్యకి డాక్టరేట్

### జగన్నాథం నర్సయ్యకి ఘన సన్మానం



వాస్తవం : వేములవాడ రూరల్

వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పొలిటికల్ సైన్స్ విభాగంలో సహా ఆచార్యునిగా పనిచేస్తున్న జగన్నాథం నర్సయ్య కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ డిగ్రీని సాధించారు. ట్రైబల్ ఉమెన్ ఎంపవర్మెంట్ త్రూ ఎస్ హెచ్ జి ఇన్ తెలంగాణ - ఏ స్టడీ" అనే అంశంపై ప్రొఫెసర్ పి. సమ్మెలాల్ పర్యవేక్షణలో తన పరిశోధన పూర్తి చేసి, ఈ నెల 9 న వైవాను విజయవంతంగా పూర్తిచేశారు. ఈ సందర్భంగా కళాశాలలో స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ జె నర్సయ్య ని మంగళవారం ఘన సన్మానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి శంకర్, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ శ్రీధర్ రావు, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ ప్రసాద్, ఐక్యుఏసి కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎం శోభారాణి, డాక్టర్ ఎస్ కృష్ణ ప్రసాద్, శకుంతల, డాక్టర్ కె శారద, డాక్టర్ కె వై కరుణ, పి తిరుపతి, వై నర్సయ్య, గోపి కృష్ణ, రాధా, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ముస్త్యాల గట్టు మల్లన్న స్వామి కల్యాణ మహోత్సవం



వాస్తవం : గోదావరిఖని

పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో ఒగ్గు సాంప్రదాయ ప్రకారం శ్రీ శ్రీ గట్టు మల్లన్న కళ్యాణ మహోత్సవం రంగ రంగ వైభవంగా జరిపించడం జరిగింది. ఈ సందర్భంగా ఒగ్గు పూజారులు మాట్లాడుతూ ఇక్కడికి వచ్చే భక్తులు కోరిన వారికి కొంగుబంగారమై కోరికలు నెరవేరుస్తాడని భక్తుల నమ్మకం ఈ కళ్యాణ మహోత్సవానికి చుట్టుపక్క గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శనం చేసుకుంటారని కళ్యాణ మహోత్సవం తర్వాత ప్రతి యొక్క భక్తులు అగ్నిగుండాల్లో నడుస్తారని వారన్నారు ఈ కార్యక్రమంలో ముస్త్యాల సర్పంచ్ సుంకరి మహేందర్, బాసినేని వినోద సత్యనారాయణ రావు, ఆంజనేయ కొండ్ర అజయ్య, బొంతల శ్రవణ్, నీలం శ్రీనివాస్ దేగ సందీప్, గుమ్మడి మల్లయ్య కొమిరినేని రామచంద్ర రావు,కొమిరినేని శ్రీనివాసరావు, రాపెల్లి శంకర్ బొద్దుపల్లి రవి సుందిళ్ల సురేష్, సుందిళ్ల రాజు గోషికలాలయ్య, భక్తులు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో భాగస్వామ్యులు కావాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా
కలెక్టర్ గరిమ అగ్రవాల్
కొదురుపాక పీహెచ్ సీలో ప్రపంచ టీబీ
నివారణ దినోత్సవం
పేషెంట్లకు పోషకాహార కిట్ల పంపిణీ
వైద్య సేవలకు ప్రశంసా పత్రాలు





వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దే కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు.ప్రపంచ టీబీ నివారణ దినోత్సవాన్ని జిల్లాలోని బోయినపల్లి మండలం కొదురుపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా 15 మంది టీబీ బాధితులకు పోషకాహార కిట్లు, కోడిగుడ్లను జిల్లాకలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికారులు పంపిణీ చేశారు. అలాగే టీబీ రహిత గ్రామాలుగా ప్రకటించిన 20 గ్రామాల కార్యదర్శులు, వైద్య సిబ్బందికి ప్రశంసా పత్రాలు, ఉత్తమ సేవలు అందిస్తున్న డాక్టర్లు, వైద్య సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందించి, శాలువాతో సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో మొబైల్ ఎక్స్ రే యంత్రం ద్వారా జిల్లాలోని 42 గ్రామాల్లో మొత్తం 100 రోజుల్లో చేయనున్న వ్యాధి నిర్ధారణ పరీక్షల ప్రోగ్రామ్ ను కలెక్టర్ ప్రారంభించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. టీబీ నివారణ దినోత్సవం సందర్భంగా పోస్టర్లు ఆవిష్కరించి, ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్' మాట్లాడుతూ....ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చి 6 నుంచి జూన్ 12 వ తేదీ వరకు అన్ని శాఖలకు సంబంధించిన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో ప్రత్యేక వైద్య నిపుణులతో సేవలు అందిస్తున్నామని వివరించారు. రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు సైతం వైద్య పరీక్షలు చేయిస్తున్నామని తెలిపారు.టీబీ ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా జిల్లాలో టీబీ నిర్ధారణ ఆరోగ్య పరీక్షలు మొబైల్ వాహనం, ఎక్స్ రే యంత్రం ద్వారా ప్రణాళిక ప్రకారం చేస్తారని, మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. మెరుగైన వైద్య సేవల కోసం జిల్లా, ఇతర ఆసుపత్రులకు తరలించి వైద్యం అందించాలని సూచించారు. టీబీ బాధితులకు ప్రతి నెలా రూ. వెయ్యి ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తున్నదని వెల్లడించారు. పేషెంట్లు కచ్చితంగా మందులు వాడుతూ.. పోషకాహారం తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 360 మందికి పోషకాహార కిట్లు పంపిణీ చేశామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత, ప్రోగ్రామ్ ఆఫీసర్ అనిత, డిప్యూటీ డీఎం హెచ్ ఓ నాగేంద్ర బాబు, వైద్యులు శంకర్, సత్యనారాయణ, ఆనంద్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ రేణు ప్రియాంక, రాజుకుమార్, తహసీల్దార్ నారాయణ రెడ్డి, సర్పంచ్ కె మంజుల, ఎంపీఓ శ్రీధర్, టీబీ సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం రైల్వే స్టేషన్‌లో శివ అనే వ్యక్తిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి



జి ఆర్ పి పోలీస్ శ్రీనివాస్

వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం రామగుండం రైల్వే స్టేషన్ లో గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేయడం వల్ల వరంగల్ పట్టణానికి చెందిన శివ అనే వ్యక్తికి  తలకు తీవ్ర గాయం కావడంతలకు విపరీతమైన రక్తస్రావం జరగడం జరిగింది. ఈ సందర్భంగా రామగుండం జి ఆర్ పి కానిస్టేబుల్ శ్రీనివాస్ స్పందించి తక్షణమే108 కు సమాచారం ఇవ్వడం జరిగిందని సమాచారం అందిన వెంటనే 108 అంబులెన్స్ హుటాహుటిన బసంత్ నగర్ 108 అంబులెన్స్  టెక్నీషియన్ పడాల అభిరామ్ ,పైలెట్ మామిడి సంపత్ సంఘటన స్థలానికి చేరుకొని తీవ్ర గాయాలైన  శివా అనే వ్యక్తికి బ్లీడింగ్ రక్తస్రావాన్ని కంట్రోల్ చేసి ప్రథమ చికిత్స అందించి అనంతరం రామగుండం వైద్య నిమిత్తం జనరల్ ఆసుపత్రికితరలించడం జరిగింది . అలాగే సకాలంలో స్పందించిన అంబులెన్స్ సిబ్బంది టెక్నీషియన్ పడాల ఆభిరామ్, పైలెట్ మామిడి సంపత్ ను జి ఆర్ పి పోలీసులు, రామగుండం స్టేషన్ అధికారులు అభినందించారు.

# ఉపాధి పనుల పరిశీలన చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీడీవో



వాస్తవం : లక్ష్మణ చందా

ఈరోజు లక్ష్మణ్ చాందా మండలంలోని మల్లాపూర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ శ్రీమతి ఉడత స్వప్న భేమేశ్వర్ గారి సమక్షంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన శ్రీమతి రాధా రాథోడ్ ఎంపీడీవో గారు. అనంతరం ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడి ప్రతి ఒక్క జాబ్ కార్డు కలిగిన వ్యక్తి  విధిగా పనికి రావాలని కొలతల ప్రకారం పనిచేయాలని సూచించడం జరిగింది. మల్లాపూర్ లో నర్సరీ మరియు కిచెన్ గార్డెన్ నిర్వహించినందుకు పంచాయతీ కార్యదర్శిని సర్పంచుని  ఫీల్డ్ అసిస్టెంట్ ను అభినందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ ఉడత స్వప్న-భేమేశ్వర్,పంచాయతీ కార్యదర్శి చైతన్య, టి.ఏ అంజయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ ఆశన్న, వైద్య సిబ్బంది, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

# భూగర్భ జలాల పెరుగుదల గురించి రైతులకు అవగాహన కార్యక్రమం

వాస్తవం : తంగళ్ళపల్లి



ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకుని తంగల్లపల్లి మండలంలోని బద్దెనపల్లి గ్రామంలో ఉన్న రైతు వేదికలో భూగర్భ జలాల సంరక్షణ, పెంపుదల  సమర్ధ నిర్వహణపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా బస్టాండ్ నుండి రైతు వేదిక వరకు ర్యాలీ నిర్వహించబడింది. అనంతరం భూగర్భ జల అధికారి ఆధ్వర్యంలో నీటి సంరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో భాగంగా భూగర్భ జలాల ప్రాధాన్యత, వాటి సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరణాత్మకంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో భూగర్భ జల అధికారి జి. నాగరాజు, అసిస్టెంట్ హైడ్రోజియోలాజిస్ట్ ఇ. రవీందర్, అసిస్టెంట్ హైడ్రాలజిస్ట్ ఎం. ప్రవీణ్ కుమార్ తో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ అవగాహన కార్యక్రమం ద్వారా భూగర్భ జలాల పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం పెంపొందించడం లక్ష్యంగా ఏర్పాటుచేయబడింది.

# గ్రామ సమస్యలపై వినతి

## సర్పంచుకు వినతిపత్రం సమర్పించిన గ్రామ పెద్దలు

వాస్తవం : ముప్కాల్



ముప్కాల్ మండల కేంద్రంలో ప్రధాన రోడ్డు మార్గాన అనగా బైపాస్ రోడ్డు నుండి మొదలుకొని ద్రోణగిరి గుట్ట రోడ్డు వరకు 45 ఫీట్ల పరిధిలో ఎలాంటి అక్రమ వ్యాపార, నివాస షెడ్లు ఉంటే అట్టి వారికి గ్రామపంచాయతీ ద్వారా నోటీసులు జారీ చేయాలని, వాటిని తొలగించేలా తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు మంగళవారం రోజు ఉదయం సర్పంచ్ కొమ్ముల సాయవ్వ, పంచాయతీ సెక్రటరీ మల్లేష్ యాదవ్ వినతిపత్రం అందజేయడం జరిగిందని అధ్యక్షుడు కట్ట మహేష్ యాదవ్ తెలిపారు. అదేవిధంగా బస్టాండ్ పరిధిలో ఇరువైపులా అనగా రెండు చోట్ల గాంధీ విగ్రహం వద్ద ప్రయాణికుల సౌకర్యం కోరకు బస్టాండ్, పబ్లిక్ టాయిలెట్స్, మంచినీటి సౌకర్యం ఏర్పాటు కోరకు గ్రామపంచాయతీ తరుపున అనుమతి ఇవ్వాలని కోరగా ఉన్నతాధికారుల అనుమతితో ఆదేశాలను అందిస్తామని పంచాయతీ కార్యాలయం సిబ్బంది తెలిపారు.కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 28 నుండి వేంపల్లి మల్లన్న జాతర ఉత్సవాలు

వాస్తవం : ముప్కాల్

ముప్కాల్ మండలం వేంపల్లి గ్రామంలో ఈ నెల 28 నుంచి 31వ తేదీ వరకు యాదవ సంఘం ఆధ్వర్యంలో మల్లన్న జాతర ఉత్సవాలు ఘనంగా చేపట్టనున్నట్లు సంఘ సభ్యులు తెలిపారు. నాలుగు రోజుల పాటు జాతర ఉత్సవాలు ఘనంగా కొనసాగుతాయన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై జాతర మహోత్సవాలు విజయవంతం చేయాలని కోరారు. భక్తుల సౌకర్యం కోసం 31 మంగళవారం రోజు అన్నదాన కార్యక్రమం ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వేంపల్లి యాదవ సంఘం పెద్దలు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# చలివేంద్రం ప్రారంభించిన సీఐ మురళి

### గజ్వేల్‌లో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు

### సేవా కార్యక్రమాలను అభినందించిన సీఐ మురళి

### ఎండ తీవ్రతపై ప్రజలకు జాగ్రత్తలు సూచన

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

వేసవి కాలంలో బాటసారుల దాహార్తి తీర్చడం గొప్ప సేవ అని ట్రాఫిక్ సీఐ మురళి అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరా పార్క్ చౌరస్తా వద్ద ఆర్యవైశ్య నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ వాసవి మాత చలివేంద్రాన్ని ఆయన ముఖ్యతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఐ మురళి మాట్లాడుతూ... ఎండ తీవ్రత కారణంగా ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఉపశమనం కలిగించే ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఆర్యవైశ్య సంఘం ఎల్లప్పుడూ సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండటం అభినందనీయమని పేర్కొన్నారు. మంచినీటితో పాటు అంబలి, మజ్జిగ పంపిణీ చేయడం వారి సేవా భావాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. ఎండలు రోజురోజుకీ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం లేకపోతే మధ్యాహ్న సమయంలో బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రయాణికులు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ





చైర్మన్ ఎన్.సి. రాజమౌళి, పిసిసి రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, సీనియర్ నాయకులు గుంటుకు శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు డాక్టర్ ఎలిశాల లింగం, డాక్టర్ ఎలిశాల కాశీనాథ్, శివకుమార్, నంగునూరి సత్యనారాయణ, తోట బిక్షపతి, సిద్ధి బిక్షపతి, సిద్దిపేట శ్రీనివాస్, ఎర్రం శ్రీనివాస్, ఎన్.సీ. శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రవికంటి చంద్రశేఖర్, గందె సంతోష్, నేతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ లేఅవుట్లను అడ్డుకోవాలి



వాస్తవం : మనోహరాబాద్

మండల కేంద్రమైన మనోహరాబాద్ గ్రామపంచాయతీ పరిధిలోని సర్వేనెంబర్ 725లో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ లేఅవుట్లు ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ రోడ్లను ప్లాట్ లకు సంబంధించిన రోడ్లగా చిత్రీకరించి ప్లాట్లు విక్రయించడానికి ప్రయత్నిస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని మంగళవారం గ్రామస్తులంతా కలిసి తహసిల్దార్ ఆంజనేయులుకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.ఇందుకుగాను తహసిల్దార్ సానుకూలంగా స్పందించి అనుమతులు లేకుండా లేఅవుట్లను ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని రియల్ ఎస్టేట్ వ్యాపారులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ర్యకల్ నిర్మల కుమార్ గౌడ్,శ్రీశైలం యాదవ్,మాజీ వార్డు సభ్యులు బండారి బాలేష్,బండి నరేందర్ గౌడ్,ప్రవీణ్ యాదవ్,నాగరాజు యాదవ్,నవీన్ తదితరులు పాల్గొన్నారు..

# టీ.బి ముక్త్ భారత్ అభియాన్ షురూ..

### క్షయ వ్యాధిని ముందుగా గుర్తిస్తే

### నయం చేయడం సులువు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

వాస్తవం : మందమర్రి

మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని అందుగుల పేట గ్రామంలో మంగళవారం జిల్లా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో క్షయ వ్యాధి లక్షణాలను ముందుగా గుర్తించినట్లయితే .. సులువుగా నయం చేయవచ్చని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఈ సందర్భంగా.. టి. బి. ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా.. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో.. పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సుధాకర్ నాయక్ అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. క్షయ వ్యాధి లక్షణాలను ముందుగా గుర్తించినట్లయితే నయం చేయవచ్చని తెలిపారు. 100 రోజుల పాటు క్షయ వ్యాధి నియంత్రణలో భాగంగా చర్యలు చేపడుతున్నామన్నారు, తేమడ పరీక్ష, ఎక్స్ రే తీసుకోవడం ద్వారా క్షయ వ్యాధిని గుర్తించవచ్చని, సరైన సమయంలో చికిత్స అందించినట్లయితే పూర్తిగా నివారించే అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయితీల పరిధిలో పరీక్షలు, చికిత్స, అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు, ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు అయినట్లయితే వ్యాధి నివారణ మరింత సులభతరం అవుతుందని తెలిపారు. క్షయ ప్రభావిత ప్రాంతాలలో 14 సంవత్సరాల పైబడిన వారందరికీ పరీక్షలు నిర్వహిస్తున్నామని, మధుమేహం, రక్తపోటు, రక్తహీనత, పోషకాహార లోపం, క్యాన్సర్ వంటి అసంక్రమణ వ్యాధులను గుర్తించడం ద్వారా క్షయ వ్యాధిని ముందుగానే గుర్తించి చికిత్స అందిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ సకాలంలో పౌష్టిక ఆహారం తీసుకోవడం ద్వారా శరీరంలో రోగ నిరోధక శక్తి పెంపొందించుకోవచ్చని, ప్రజలు సొంత ఆలోచనతో మందులు వినియోగించకూడదని, ప్రజల సౌకర్యార్థం జిల్లాలో ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖాన, పల్లె దవాఖాన, ప్రభుత్వ సాధారణ ఆసుపత్రులు, ప్రభు






త్వ వైద్య కళాశాల ద్వారా ఉచితంగా సేవలు అందించడం జరుగుతుందని, వైద్యుల సలహా మేరకు మాత్రమే మందులు వినియోగించాలని తెలిపారు. క్షయ వ్యాధి నివారణలో భాగంగా ఆరోగ్య ఉపకేంద్రాల వైద్యులు, సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. వ్యాధి పూర్తిగా నయం అయ్యేవరకు తప్పనిసరి గా వైద్యుల సూచన ప్రకారం మందులను వినియోగించాలని, వ్యాధి నయం అయిన తరువాత వైద్య పరీక్షల నివేదిక అనంతరం వైద్యుల సూచన మేరకు మాత్రమే మందుల వినియోగం ఆపాలని తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులకు కీలు ఫౌండేషన్ ద్వారా డా. రాజ్ కిరణ్ సంస్థ ద్వారా న్యూట్రిషన్ కిట్లను అందించామని, ఈ కిట్లు వినియోగించడం ద్వారా వ్యాధిని ఎదుర్కొనవచ్చని తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం నిశ్చయ భూషణ్ యోజన క్రింద ప్రతి నెల 1 వేయి రూపాయలు పోషణ మధ్యము చికిత్స కాలం వరకు అందిస్తున్నామని తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులు దగ్గిన, తుమ్మిన క్షయ క్రిములు బయటకు వస్తాయని, మాస్క్ ధరించినట్లయితే.. క్షయ వ్యాధిని నియంత్రించవచ్చని, సాధ్యమైనంత వరకు గాలి, వెలుతురు అందుతున్న ప్రాంతాలలో ఉండాలని తెలిపారు. జిల్లాలో 759 మంది క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి గత కొంతకాలంగా చికిత్స అందిస్తున్నామన్నారు, వీరికి పోషకాహారం కోసం డి బి టి ద్వారా 150 మంది రోగులకు 6 వేల రూపాయల చొప్పున పోషకాహారం కోసం అందిస్తామని తెలిపారు. స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో ప్రజలలో వ్యాధి నివారణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వ్యాధిగ్రస్తులను తొందరగా గుర్తించడం, సమయానికి మందులు అందించడం జరుగుతుందని, జిల్లాలోని రోగులకు పోషకాహారం అందే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని, క్షయ వ్యాధి రహిత జిల్లాగా మంచిర్యాలను తీర్చిదిద్దుదామని తెలిపారు. అనంతరం ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా.. జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన ఆరోగ్య సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు.అనంతరం పొన్నారం గ్రామంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్ తో కలిసి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో.. భాగంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి లబ్ధిదారులకు సరైన అవగాహన కల్పించి, నిబంధనల ప్రకారం ఇండ్లు నిర్మించుకునేలా చూడాలన్నారు, పనులు త్వరగా పూర్తిచేసేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువల వ్యవస్థను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ.. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానా విధించాలని తెలిపారు. గ్రామంలో నర్సరీని సందర్శించి వేసవి అయినందున సకాలంలో నీటిని అందించి మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సతీష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్, వైద్యాధికారులు డా. అరుణ, డా. రమేష్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సి పి ఓ లు, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సహారా ఇండియా గ్రూప్ కంపెనీలో డిపాజిట్ చేసిన వారందరికి డబ్బులు అందించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ డిమాండ్ సిరిసిల్ల ఆర్ డిఓకి వినతి



వాస్తవం : సిరిసిల్ల

సహారా ఇండియా గ్రూప్ కంపెనీలో డబ్బులు డిపాజిట్ చేసిన వారందరికి ప్రభుత్వం వెంటనే ఎలాంటి షరతులు లేకుండా వెంటనే డబ్బులు అందించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సహారా బాధితులతో కలిసి సిరిసిల్ల ఆర్ డిఓ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ మాట్లాడుతూ.... సహారా ఇండియా గ్రూప్ కంపెనీలో అవసరాలకు ఉపయోగపడతాయని, అధిక వడ్డీ వస్తుందని కోట్లాదిమంది ప్రజలు డబ్బులు వివిధ పద్ధతులలో పొదుపు చేసుకోవడం జరిగిందపోయారన్నారు. 2023 నవంబర్ నెలలో సహారా గ్రూప్ అధినేత సుబ్రతా రాయ్ మరణించిన తర్వాత కంపెనీ మూతపడటంతో డబ్బులు డిపాజిట్ చేసిన గడువు ముగిసిన తర్వాత కూడా డిపాజిటర్లకు డబ్బులు చెల్లించకపోవడంతో కోర్టులో కేసు వేయగా సుప్రీంకోర్టు 2023 మార్చి 29వ తేదీన ఈ కంపెనీని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని అట్టి కంపెనీ యొక్క ఆస్తులను జప్తు చేసి ఒక సంస్థ ద్వారా డబ్బులు జమ చేసిన వారందరికి ఒక సంవత్సరం లోపు చెల్లించాలని ఆదేశించడం జరిగిందని, అయినప్పటికి కేంద్ర ప్రభుత్వం బాధితులు డిపాజిట్ డిపాజిట్ చేసిన డబ్బులు ఇవ్వకుండా అనేక నిబంధనలు, షరతులు పెడుతూ 2023 మార్చి నెలలోపు పూర్తయిన అదే విధంగా 10 వేల నుండి 50 వేల లోపు ఉన్నటువంటి వారికి మాత్రమే డబ్బులు చెల్లిస్తూ మిగతా వారందరికీ అన్యాయం చేస్తుందని డబ్బులు డిపాజిట్ చేసిన వారందరు సహారా ఆఫీసుల చుట్టూ తిరిగి తిరిగి విసిగి వేసారి పోయారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా డబ్బులు డిపాజిట్ చేసిన వారందరికి వెంటనే అందించాలని లేకుంటే రాబోయే రోజుల్లో సహారా బాధితులందరితో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జవ్వాజి విమల, కోడం రమణ, సిపిఎం నాయకులు ఆడెపు రజిత, సందుపట్ల పోచమల్లు, గోవర్ధన్, సహారా బాధితులు బొడ్డు వీరేశం, నందం, లక్ష్మీపతి, నరేష్, సదానందం, కవిత, సుజాత, లక్ష్మి, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం




వాస్తవం : సిరిసిల్ల

తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగానికి బడ్జెట్‌లో 15 శాతం నిధులు కేటాయించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ ఏబీవీపీ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. సిరిసిల్ల పట్టణంలోని చేనేత విగ్రహం వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ లోపల్లి రాజు రావు మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్‌లో విద్యకు 15 శాతం నిధులు కేటాయించకపోవడం వల్ల విద్యా వ్యవస్థ కుంటుపడుతోందని విమర్శించారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల వేలాది మంది విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొందని, ప్రభుత్వం తన నిర్లక్ష్య వైఖరిని వీడాలని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వెంటనే బకాయిలు చెల్లించకపోతే, రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ?ఈ నిరసన కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా హాస్టల్ ఇంచార్జి పూజ కార్తీక్, సిరిసిల్ల టౌన్ వైస్ ప్రెసిడెంట్ కేసరి శివ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఫణ్ కిషోర్, వంశీకృష్ణ, సాయి, నిఖిల్, అరుణ్, లావణ్య, శృతి, స్వాతి, పావని, తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

### 3కె రన్ పోస్టర్‌ను ఆవిష్కరించిన పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

యువత డ్రగ్స్ వంటి దురలవాట్లకు దూరంగా ఉండి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తూ ఇన్‌స్పైర్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఫౌండేషన్ మూడవ వార్షికోత్సవం సందర్భంగా ఏప్రిల్ 19వ తేదీన నిర్వహించబోయే యాంటీ డ్రగ్స్ 3కె రన్ పోస్టర్‌ను సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్. రష్మి పెరుమాళ్ మంగళవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... డ్రగ్స్ మహమ్మారిని రూపుమాపడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఏప్రిల్ 19న జరిగే ఈ 3కె రన్‌లో యువత, విద్యార్థులు, నగర ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇన్‌స్పైర్ గ్లోబల్ ఫౌండేషన్ 3వ వార్షికోత్సవం. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఇన్‌స్పైర్ గ్లోబల్ ఫౌండేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ పి. గోపాల్, వైస్ ప్రెసిడెంట్ కేతోజి వినోద్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సుధాకర్, సభ్యులు నల్ల నవీన్, ఇతర ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ సమాజంలో పెరుగుతున్న మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన కల్పించడమే ఈ రన్ యొక్క ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు.

# ముఖ్యమంత్రికి పాలాభిషేకం



వాస్తవం : లక్ష్మణ చందా

తెలంగాణ రైతాంగానికి రైతు భరోసా నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కనకాపూర్ కూడలిలో పాలాభిషేకం చేయడం జరిగింది ఇందులో మండల అధ్యక్షులు వొడ్నల రాజేశ్వర్ గారు కనకాపూర్ వడ్యాల్ గ్రామ సర్పంచులు రాజ్యలక్ష్మి వెంకట్ రాజు గారు నరేష్ గారు మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్ ఆమోదంపై సంబురాలు



వాస్తవం : అందోల్

రాష్ట్ర ప్రభుత్వం అడ్వకేట్ బిల్ ప్రొటెక్షన్ ఆమోదంపై జోగిపేట్ లాయర్లు సంబరాలు చేసుకున్నారు. గతంలో ప్రొటక్షన్ బిల్లుపై ప్రభుత్వానికి విన్నవించినందున అట్టి బిల్లును ప్రభుత్వం ఆమోదింప చేసింది. దీనికి జోగిపేట మున్సిపల్ కోర్ట్ న్యాయవాదులు జోగిపేట పట్టణంలోని హనుమాన్ చౌరస్తా వద్ద భారీగా బాణ సంచారాలు కాల్చుకుంటూ స్వీట్లు మంచిపెట్టారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రొటెక్షన్ బిల్లును అడగగానే ఆమోదింపజేసిన ప్రభుత్వానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నారాయణరెడ్డి ,జాంగిర్ రెడ్డి కృష్ణారెడ్డి, చంద్రారెడ్డి, అల్లే శ్రీకాంత్, లింగం, జగన్మోహన్ రెడ్డి , మల్లేశంతదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు



### వేములవాడ డిఎస్పీ ఎ శ్రీనివాసులు విచారణ

వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం లింగంపేట గ్రామంలోని శ్రీ సీతారామస్వామి ఆలయ చైర్మన్ పదవి విషయంలో సర్పంచ్ నరేష్, ఉప సర్పంచ్ ఆకుల ఎల్లయ్యతో తర్రె చంద్రశేఖర్ల మధ్య గొడవ తలెత్తింది. తర్రె చంద్రశేఖర్ ను కులం పేరుతో దూషించిన సర్పంచ్ కొక్కుల నరేష్, ఉపసర్పంచ్ ఆకుల ఎల్లయ్య తోపాటు సుంకి వేణులపై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు కాగా, గొడవను ప్రోత్సహించిన దప్పుల అశోక్ పై కేసు నమోదు చేసినట్లు చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ పేర్కొన్నారు. ఈ సంఘటనపై వేములవాడ డిఎస్పీఎ శ్రీనివాసులు లింగంపేటలో విచారణ చేపట్టారు. శ్రీరామనవమి శాంతియుతంగా జరుపుకోవాలి...లింగంపేట గ్రామంలోని శ్రీ సీతారామస్వామి ఆలయంలో శ్రీరామ నవమి వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని వేములవాడ డిఎస్పీ ఎ శ్రీనివాసులు గ్రామస్తులకు సూచించారు. సీతారామస్వామి ఆలయ పాత కమిటీ శ్రీరామనవమి వేడుకలను నిర్వహించాలని గ్రామస్తుల సమక్షంలో సూచించారు. దీంతో ఇరు వర్గాలు సమ్మతించారు.

# పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

వాస్తవం : వేములవాడ

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌ను మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలు, రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. కేసుల దర్యాప్తులో ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని, పెండింగ్ లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి, చట్టపరంగా నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలని ఆదేశించారు. ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను పకడ్బందీగా అమలు చేయాలని, వార్డులు, గ్రామాలను నిరంతరం సందర్శిస్తూ ప్రజలతో మమేకమై నేర నియంత్రణలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రజా ఫిర్యాదులపై ఆలస్యం చేయకుండా బాధితులకు తక్షణ స్పందన ఇవ్వాలని తెలిపారు. పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, డయల్ 100 కాల్స్‌కు వెంటనే స్పందిస్తూ సంఘటనా స్థలానికి త్వరితగతిన చేరుకోవాలని బ్లూ కోల్ట్, పెట్రోల్ వాహన సిబ్బందిని ఆదేశించారు. పెట్రోలింగ్ సమయంలో రౌడీ షీటర్లపై నిఘా ఉంచాలని పేర్కొన్నా



రు. నేరాల నివారణలో భాగంగా సీసీటీవీ కెమెరాల ఏర్పాటు పెంచాలని, కీలక ప్రదేశాల్లో మరిన్ని కెమెరాలు అమర్చేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని, అరైవ్..అలైవ్ కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజూ డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్ల డ్రైవింగ్‌పై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో వేములవాడ డీఎస్పీ ఎ శ్రీనివాస్, పట్టణ సిఐ వీరప్రసాద్ ఉన్నారు.

# మహిళ సమాఖ్య భవన నిర్మాణ పనులు పరిశీలన



వాస్తవం : వేములవాడ రూరల్

వేములవాడ మండలం మర్రిపల్లి గ్రామంలో ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్న మహిళ సమైక్య భవనం పనులను మంగళవారం వేములవాడ రూరల్ ఎంపీడీవో శ్రీనివాస్ పరిశీలించారు. భవనం పనులను పూర్తి చేసి అమలుల్లోకి తీసుకువచ్చేలా ప్రత్యేక దృష్టి సారించాలని సదరు కాంట్రాక్టర్ ను సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ లాస్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి వినోద్ పాల్గొన్నారు.

# శ్రీరామనవమి కళ్యాణోత్సవానికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

వాస్తవం : వేములవాడ

వేములవాడ రాజన్న క్షేత్రంలో శ్రీరామనవమి పర్వదినమైన శుక్రవారం నిర్వహించే శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం సందర్భంగా భారీగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అధికారులకు సూచించారు. వేములవాడ ఆలయ అధికారులు, పోలీస్ అధికారులతో కలిసి మంగళవారం జిల్లా ఎస్పీ మహేష్ బి గితే క్షేత్రస్థాయిలో ఆలయ పరిసరాలు, శివర్చన ప్రదేశం, పార్కింగ్ ప్రదేశాలు పరిశీలించి పలు సూచనలు చేసారు. ఈసారి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శివార్చన వేదికపై శ్రీ సీతారాముల వారి కళ్యాణోత్సవం నిర్వహించనున్న నేపథ్యంలో భక్తులకు సులభంగా, సౌకర్యవంతంగా దర్శనం కల్పించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని తెలిపారు. భక్తుల భద్రతా దృష్ట్యా బ్యారికేడ్లు, కళ్యాణోత్సవం అనంత



రం స్వామివారిని దర్శించుకునేందుకు ప్రత్యేక క్యూలైన్లు, పార్కింగ్ సదుపాయాలపై , సైన్ బోర్డ్స్ పై ప్రత్యేక దృష్టి సారించి, ట్రాఫిక్ రద్దీని నియంత్రించే విధంగా ప్రణాళికలు అమలు చేయాలని సూచించారు. భక్తుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ డిఎస్పీ ఎ శ్రీనివాసులు, పట్టణ సిఐ వీరప్రసాద్, ఆలయ ఈ ఈ రాజేష్, డిఈ రఘునందన్, రామ్ కిషన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ సూర్యనారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో మూగజీవాలకు ఆహారం అందజేత




వాస్తవం : జైపూర్

సూర్యనారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో కుర్మా చలం మనోజ్ కుమార్, వారి తండ్రిగారైన కుర్మా చలం సూర్యనారాయణ ఆశయాలలో భాగంగా మంగళవారం రోజున మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గర్మిళ్ల గోశాల యందు ఉన్న మూగజీవాలకు ఆహారంగా కూరగాయలు, చెరుకు రసం పిప్పి నీ సేకరించి ఆవులకు అందజేశారు, ఈ సందర్భంగా శ్రీ సూర్యనారాయణ సేవా సమితి నిర్వాహకులు, కుర్మ చలం మనోజ్ కుమార్, మాట్లాడుతూ వేసవికాలంలో మూగజీవాలు , ఆహారం, త్రాగునీటి కొరకు ఇబ్బందులు ఎదుర్కొంటాయని, వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని వేసవికాలం ముగిసే వరకు సేవా కార్యక్రమాన్ని కొనసాగించడం జరుగుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో వారి వెంట డా. టి. గంగయ్య, డా. ఎం. కుమారస్వామి, ఎన్. వెంకటరమణ, పవన్, రాజు నాయక్, మహేష్, శ్రీధర్, శృతి, అనూష, శిరీష, అఖిల, ఉన్నారు.

# అధికారులు ప్రజా సమస్యలను పట్టించుకోవాలి

## సీతారాం ధూళిపాళ

వాస్తవం : రాజేంద్రనగర్

ప్రజా సమస్యలను గాలికొదిలేసిన అధికారులు వాటి పరిష్కారం పై దృష్టి సారించాలని మణికొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు. మంగళవారం స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, పార్కుల అభివృద్ధిని చేపట్టాలని కోరుతూ ఆయన శేర్లింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ... మున్సిపల్ అర్బన్ బయోడైవర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ అమృతను కలిసి పార్కుల అభివృద్ధి కొరకు చర్చించామని తెలిపారు. ఇందులో భాగంగా నెమలి నగర్ పార్క్, పుప్పాలగూడ బాలాజీ నగర్ లోని పీవీ నరసింహారావు పార్క్ ల బాగోగులను పట్టించుకోవాలని కోరామన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు బిఆర్ఎస్ పార్టీ తరఫున నిరంతరం పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు. సంబంధిత అధికారులకు సమస్యలను విన్నవించినా పట్టించుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు. అంబేద్కర్ భవన్ నిర్మాణం, బుల్కాపూర్ నాలాలో చెత్త తొలగింపు, వీధి వ్యాపా




రుల విక్రయ కేంద్రాల ఏర్పాటు విషయాన్ని ఎన్నోసార్లు అధికారులకు వద్దకు తీసుకెళ్లినా ఫలితం లేదని వాపోయారు. పందెం వాగు బాక్స్ డ్రైన్ కట్టడం, టీం ఫర్ బిల్డర్స్ పై చర్యలతో పాటు చాలా అంశాలను ఎప్పటికప్పుడు అధికారులకు తెలుపుతున్నా స్పందన కరువైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు స్పందించకపోతే ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కుంభగళ్ళ ధనరాజ్, గుట్ట మీది నరేందర్, ఉపేంద్ర నాథ్ రెడ్డి, కిరణ్, భానుచందర్, సుమనలిని, మంజు, దేవి ప్రియ తదితరులు పాల్గొన్నారు.




జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190



వాస్తవం



# శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నాటక ప్రదర్శన

## కళాకారులను అభినందించిన ఉద్యమ కళాకారుల రాష్ట్ర కన్వీనర్ కళా తపస్వి యెల్ల పోశెట్టి



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండల కేంద్రంలో సాధు సజ్జన భజన కళా మండలి ఆధ్వర్యంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నాటక ప్రదర్శన నిర్వహించారు.నాలుగు దశాబ్దాలుగా నాటక ప్రదర్శన నిర్వహించడం కొనసాగుతుంది.ఈ క్రమంలో కళాకారుల నాటికి ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది.రంగస్థల కళలకు జీవం పోస్తున్న చందుర్తి గ్రామ కళాకారులను తెలంగాణ ఉద్యమ కళాకారుల రాష్ట్ర కన్వీనర్ కళా తపస్వి యెల్ల పోశెట్టి అభినందించారు.ఈ కార్యక్రమంలో చందుర్తి సర్పంచ్ పులి సత్యం గౌడ్, చందుర్తి సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, మాజీ సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్. మేడిశెట్టి రాజు, దేవుడు మల్లేశం, మర్రి లక్ష్మయ్య, మర్రి లక్ష్మన్, గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులు, చిలుక భూమేష్, దారం రామచంద్రం, బాసెట్టి భాస్కర్. వులిగే ప్రసాద్, మర్రి భూమేష్, పులి నారాయణ, తెలంగాణ రాష్ట్ర జానపద కళా సంస్థల అధ్యక్షులు బోల్ల కొమురయ్య, ఉత్తర తెలంగాణ విభాగం అధ్యక్షులు బొద్దు రాములు, వెన్నమల్ల వెంకటేష్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమకారుల అధ్యక్షులు బొజ్జ కనకయ్య, రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల జిల్లా అధ్యక్షులు వాలాల దేవయ్య, నాటక మండలి నిర్వాహకులు మర్రి (షిరిడి) మల్లేశం, అన్నారం శ్రీనివాస్, దర్శనాల శంకరయ్య, కాసర్ల శ్రీనివాస్, చందుర్తి మండల అధ్యక్షులు దొంగరి లక్ష్మీరాజం, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణానికి భూమి పూజ



వాస్తవం : వేములవాడ

రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సారథ్యంలో వేములవాడ పట్టణం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దబడుతోంది. పట్టణ ప్రజల అవసరాలను గుర్తించి వేములవాడ పట్టణంలోని మండల పరిషత్ ఆవరణలో ఉన్న మున్సిపల్ పార్కు వద్ద సందర్శకులు, ప్రజల సౌకర్యార్థం రూ. 15 లక్షల వ్యయంతో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణానికి మంగళవారం మున్సిపల్ చైర్మన్ పుల్కాం రాజు అధికారులతో కలిసిభూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కాం రాజు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. పార్కుకు వచ్చే వేలాది మంది సందర్శకులు, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించి ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో ఈ నిధులను మంజూరు చేయించారని పేర్కొన్నారు.నాణ్యతతో కూడిన నిర్మాణాన్ని గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.పట్టణంలోని ప్రతి వార్డులో డ్రైనేజీలు,సిసి రోడ్లు,తాగునీటి సౌకర్యాలతో పాటు ఇలాంటి పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించడం ద్వారా పట్టణ పరిశుభ్రతకు, ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, ఏఈ అనన్య, టీఓ అన్వేష్, స్థానిక కౌన్సిలర్లు, వివిధ విభాగాల మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# దైవ సేవకులై యేసు ప్రభువును సేవిస్తే ఆశీర్వాదాలు లభ్యం

## రెవరెండ్ డాక్టర్ జాషువా గుమ్మళ్ళ



వాస్తవం : రాజేంద్రనగర్

పట్టుదలతో ప్రార్థన చేసి దైవ సేవకులై ఏసుప్రభువును సేవిస్తే ఆయన ఆశీర్వాదాలు లభ్యమవుతాయని జాషువా గుమ్మళ్ళ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రెవరెండ్ డాక్టర్ జాషువా గుమ్మళ్ళ అన్నారు. మంగళవారం ఉప్పర్ పల్లి లోని రాక్ చర్చ్ లో రెవరెండ్ ఎన్. రాజారాం అధ్యక్షతన పాస్టర్ బట్టు శ్రీకాంత్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశం జరిగింది. రెవరెండ్ డాక్టర్ జాషువా గుమ్మళ్ళ ముఖ్యఅతిథిగా పాల్గొని బైబిల్ సందేశాలను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ... సేవకులుగా పనిచేస్తున్న వారు దేవుని కొరకు అర్పితం అయ్యే విధంగా ఉండాలన్నారు. దేవుని సేవ చేయడం గొప్ప విషయమని చెప్పారు. తాను నలభై రెండు సంవత్సరాలుగా యేసయ్య సేవలో ఉన్నానని తెలియజేశారు. నేటికీ కూడా నూతన విషయాలను నేర్చుకుని సంఘ సభ్యులకు బోధిస్తానన్నారు. ప్రభువుకు అంకితమై ప్రార్థన చేయాలన్నారు. ఆత్మ, సంఘం, నీతి కోసం భారం కలిగి ప్రార్థించాలన్నారు. నేడు ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలు జరుగుతున్నా, కరువులు సంభవిస్తున్నా, అనేక ప్రమాదాలు జరుగుతున్నా ప్రజలలో చలనం లేకుండా పోతుందని నిరాశ చెందారు. సమావేశంలో రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ కె. సుందర్ పాల్ మూడు సంవత్సరాలుగా సహకరించిన ప్రతి ఒక్క సేవకునికి ధన్యవాదాలు తెలిపారు. రెవరెండ్ దీవెన్ ఆరాధనలు నడిపించారు. మోజెస్ బండారి, ఎ. డానియల్ లు సాక్ష్యం చెప్పి దేవుని మహిమను తెలియపరిచారు. రెవరెండ్ జె పీ పాల్ ప్రార్థన నడిపించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీని ఫెలోషిప్ గవర్నింగ్ బాడీ సభ్యులను జాషువా గుమ్మళ్ళ ప్రకటించారు. ఫెలోషిప్ నూతన అధ్యక్షులుగా రెవరెండ్ సీ. హెచ్. సునీల్ సామ్యూల్, ఉపాధ్యక్షులుగా రెవరెండ్ ప్రమోద్, ప్రధాన కార్యదర్శి గా రెవరెండ్ ప్రణీత్ బాబు, సంయుక్త కార్యదర్శి గా పాస్టర్ సోమారం రాజ్ కుమార్, కోశాధికారిగా పాస్టర్ బట్టు శ్రీకాంత్, కమిటీ సభ్యులు గా రెవరెండ్ మొండితోక విజయ్ కుమార్, రెవరెండ్ యేసు రత్నం, బ్రదర్ రాజ్ కుమార్ ఇశ్రాయేల్, రెవరెండ్ గుంటి డానియల్, రెవరెండ్ గోపాల్ నాయక్ లు నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం కు చెందిన పాస్టర్లు, పాస్టరమ్మ లు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్వి నాయకుల ముందస్తు అరెస్టు



వాస్తవం : దౌల్తాబాద్

ప్రభుత్వం ఇచ్చిన బోగస్ హామీలను నిరసిస్తూ చేపట్టిన "చలో అసెంబ్లీ" కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో మంగళవారం దౌల్తాబాద్ మండలంలో బీఆర్ఎస్వి నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్వి నాయకులు ఖలీలోద్దీన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంపై నిరసనగా ఈ కార్యక్రమం చేపట్టామని, ప్రజాస్వామ్య హక్కులను అడ్డుకోవడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మున్సిపల్ కార్మికులకు రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలి

## బకాయి జీతాలు, ఈఎస్ఐ పిఎఫ్ అమలు చేయాలని డిమాండ్

## చలో హైదరాబాద్‌కు వెళ్లే యూనియన్ నాయకుల ముందస్తు అరెస్ట్

## సిఐటియు జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు అమలు చేసి, బకాయి జీతాలు వెంటనే చెల్లించడంతో పాటు ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలి అని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న ధర్నాకు వెళ్లేందుకు సిద్ధమైన యూనియన్ నాయకులను గజ్వేల్ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. అరెస్టు చేసిన నాయకులను పరామర్శించిన ఎల్లయ్య మాట్లాడుతూ, మున్సిపల్ కార్మికుల్లో అధిక శాతం దళితులేనని, పెరుగుతున్న ధరల నేపథ్యంలో ప్రస్తుత వేతనాలతో కుటుంబాలు గడవడం కష్టమై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం వేతనాలు పెంచకుండా పని భారం పెంచుతూ కార్మికులపై ఒత్తిడి తీసుకువస్తోందని, సమస్యలు పరిష్కరించకుండా ముందస్తు అరెస్టులతో భయాందోళనలు సృష్టించడం సరైంది కాదని విమర్శించారు. ప్రజా పాలన అంటే ఇదేనా అంటూ ప్రశ్నించారు. గజ్వేల్ మున్సిపల్ పరిధిలో ఐదు నెలలుగా జీతాలు రాక కార్మికులు అప్పులపాలై తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కార్మికుల సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. అరెస్టు అయిన వారిలో యాదగిరి, కుమార్, చంద్రం, బాలయ్య, స్వామి, నర్సింలు తదితరులు ఉన్నారు.

# ఇదేంటి.. అంటే అరెస్టులా..?

## స్వేచ్ఛగా ఎవరైనా.. నిరసన చేయవచ్చన్న సీఎం మాట ఎడబాయే.. విద్యార్థులందరికీ స్కాలర్షిప్ ఇచ్చారా..?



**వాస్తవం : మందమర్రి**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో మంగళవారం తెల్లవారుజామున బిఆర్ఎస్ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు. పూర్తి వివరాలకు వెళ్తే.బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో..రాష్ట్రంలో విద్య వ్యవస్థకు సరైన ఆదరణ కరువైందని ,రాష్ట్ర బడ్జెట్లో విద్యావ్యవస్థకు సరిపోను నిధులు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, దీనికి తోడు విద్యావంతుల వయస్సు దాటిపోతున్న ..ఇప్పటివరకు జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోగా.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనకు వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా. విద్యా వ్యవస్థకు విద్య మంత్రిని నియమించకపోవడంతో పాటు .ఒక్క ఉద్యోగ ప్రకటన చేయకుండా.. కాలయాపన చేస్తూ.. విద్యార్థుల పట్ల ద్వంద వైఖరి వహిస్తూ.. పేద, మధ్య తరగతి విద్యార్థులకు ప్రభుత్వం నుండి వచ్చే స్కాలర్షిప్ల సక్రమంగా అందివ్వడంలో విఫలమైనందుకు నిరసనగా..ఇదేంటి అని అడిగే ప్రయత్నం చేయడానికి బిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పిలుపుమేరకు మంగళవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి సంసిద్ధమవుతున్న సందర్భంలో.. మంగళవారం తెల్లవారుజామున రాష్ట్రమంతటా.. బిఆర్ఎస్ పార్టీ నాయకులను ఎక్కడికక్కడ అక్రమ అరెస్టులు చేసి భయభ్రాంతులకు గురి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు ఆ పార్టీ నాయకులు. ఎవరైనా ..స్వేచ్ఛగా తమ నిరసనలు తెలుపవచ్చన్న సీఎం మాటలు, నీటి మూటలేనా? రాష్ట్ర ముఖ్యమంత్రి మాటలకే పరిమితం అయ్యారన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులను అక్రమ అరెస్టులు చేస్తూ.. వారి నోటిని నొక్కితే.. ప్రజా వ్యతిరేకత ఎక్కువ అవుతుందన్నారు. ప్రజా తిరుగుబాటు నుండి ఏ ప్రభుత్వం తప్పించుకోలేదంటూ.. బిఆర్ఎస్ పార్టీ తరుపున ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు.అక్రమ అరెస్టుల ద్వారా ప్రభుత్వాన్ని ఎన్నో రోజులు నడపలేరనీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా.. మేల్కొని ,మీరిచ్చిన 6 గ్యారంటీలకు చట్టబద్ధతతో పాటు,420 హామీలకు భద్రత కల్పించాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా.. పోలీసుల అక్రమ అరెస్ట్ కు గురైన వారిలో మందమర్రి పట్టణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొంగల తిరుపతిరెడ్డి ,తోట సురేందర్, మాస్ వెంకటేష్ ,అఖిలేష్ పాండే, మొగరం శీను, ఉప్పాల సత్యనారాయణ తదితరులున్నారు.

# బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్



**వాస్తవం : అందోల్**

బిజెపి నాయకుల పిలుపుమేరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తారు అనే ఉద్దేశంతో జోగిపేట పోలీసులు జోగిపేట బిజెపి సీనియర్ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు రామచంద్ర రావు పిలుపుమేరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళుతుండగా ముందస్తుగా బిజెపి నాయకులైన ప్రభాకర్ గౌడ్ ,సుమన్, కడల రాము లు లను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల ను నెరవేర్చడంలేదని ఎన్నికల ముందు ఎన్నో హామీలను ఇచ్చి వాటిని అమలు చేయడంలో విఫలమైందన్నారు తెలంగాణలో. కాంగ్రెస్ టిఆర్ఎస్ లు ఫెయిల్ అయ్యారని వచ్చే ఎన్నికల్లో తెలంగాణ లో బిజెపి బాగా వేస్తుందని వారు జోష్యం చెప్పారు.

# పాడి అభివృద్ధితోనే పల్లెల ప్రగతి

## సర్పంచ్ వెంకటేష్



**వాస్తవం : శంకరపట్నం**

పాడి పశువుల అభివృద్ధితోనే పల్లెలు ప్రగతి సాధిస్తాయని సర్పంచ్ వడ్లకొండ వెంకటేష్ అన్నారు. శంకరపట్నం మండలంలోని, అంబాలాపూర్, ఇప్పలపల్లి గ్రామాలలో మొలంగూర్ పశు వైద్యాధికారి వి. మాధవరావు ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి గాలికుంటు నివారణ టీకాలు ఉచితంగా వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ వెంకటేష్ హాజరై ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రతి రైతు పాడి పశువుల పెంపకం కు ముందుకు సాగాలని, పాడి పశువుల పెంపకంతో కుటుంబాలు ఆర్థికంగా ఎదిగేందుకు ఎంతో దోహదపడుతుందని, ప్రతి రైతు పాడి పశువుల పెంపకం కోసం కృషి చేయాలని సూచించారు. పాడి పశువుల పెంపకంతో కుటుంబాలు, ఆరోగ్యంగా, రైతుకు ఆర్థిక ఎదుగుదలకు పశువుల పెంపకం మేలు చేస్తాయని సర్పంచ్ వెంకటేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పొన్నం మహేష్, గోపాలమిత్రులు, పశు వైద్యశాల సిబ్బంది, తదితరులు ఉన్నారు

# నిద్రమత్తులో డ్రైవింగ్‌పై భీమారం పోలీసుల చర్యలు




## డ్రైవర్లకు అవగాహన,భద్రతకు ప్రాధాన్యం

**వాస్తవం : జైపూర్**

రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా,(ఐపీఎస్), ఆదేశాల మేరకు,మంచిర్యాల జోన్ పరిధిలోని భీమారం పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎ .రాజేందర్ ఆధ్వర్యంలో రాత్రి వేళల్లో నిద్రమత్తులో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశాలు అధికంగా ఉన్న నేపథ్యంలో భీమారం పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.రాత్రివేళల్లో పహారా నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది నిద్రమత్తులో డ్రైవింగ్ చేస్తున్న డ్రైవర్లను గుర్తించి,వారికి తక్షణమే విశ్రాంతి కల్పించే చర్యలు తీసుకుంటున్నారు.డ్రైవర్లకు ముఖం కడగించి,టీ తాగించడంతో పాటు కొంతసమయం వారితో మాట్లాడి నిద్రమత్తు తగ్గేలా చేసి, అనంతరం మాత్రమే ప్రయాణం కొనసాగించాలని సూచిస్తున్నారు. అదేవిధంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ,అలసటగా ఉన్నప్పుడు వాహనం నడపకూడదని, అవసరమైతే విరామం తీసుకోవాలని సూచిస్తున్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రమాదాలను తగ్గించడం,ప్రజల ప్రాణాలను కాపాడడం ప్రధాన లక్ష్యంగా భీమారం ఎస్ఐ ఏ. రాజేందర్, పోలీస్ సిబ్బంది పనిచేస్తున్నారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి,రాత్రి సమయంలో జాగ్రత్తగా వాహనాలు నడపాలని భీమారం ఎస్ఐ ఎ.రాజేందర్, ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# జిల్లా వ్యాప్తంగా అకాల వర్షాలు

## ఓవైపు ఉపశమనం మరోవైపు రైతులకు భయం

## వడగండ్ల వర్షంతో రైతులకు నష్టం





**వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో మంగళవారం అకాల వర్షాలు కురిపించాయి. ఈదురు గాళ్ళతో కూడిన వర్షం కురిపించడంతో భయానక వాతావరణం నెలకొంది. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంతో పాటు వేములవాడ, చందుర్తి, వీర్నపల్లి, కోనరావుపేట, ఎల్లారెడ్డిపేట, రుద్రంగి, ముస్తాబాద్, ఇల్లంతకుంట, తంగళ్ళపల్లి, గంభీరావు పేట మండలాల్లో వర్షాలు కురిశాయి. చందుర్తి మండలంలో వడగండ్ల వర్షం కురిపించగా కొంత మేరకు నష్టం వాటిల్లింది. ఈదురు గాలులు కురిపించగా మామిడికాయలు తెగిపడ్డాయి. విద్యుత్ సరఫరకు అంతరాయం వాటిల్లింది.వేసవికాలంలో ఎండలు దండికొడుతుండగా ప్రజలు ఉక్కపోతతో ఉక్కరిబిక్కిరి అవుతున్నారు.వేసవి ఉష్ణోగ్రతతో ప్రజలు పనిచేసుకోలేని పరిస్థితి నెలకొంది.ఎండ తీవ్రతతో ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు ఆకాశంలో పెనుమార్పుతో అకస్మాత్తుగా ఉరుములు, మెరుపులతో వర్షం కురిపించగా ఉపశమనం పొందారు. ఇదిలా ఉండగా వరి పొలాలు పొట్టదశలో ఉండగా వడగండ్ల వర్షం కురిస్తే నష్టం వాటిల్లిందని రైతులు భయంలో ఉన్నారు.మళ్లీ వడగండ్ల వర్షం కురుస్తుందనే రైతులు భయంలో ఉన్నారు..



# బాలల భద్రత, సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

## కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వాస్తవం : పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా విద్య మరియు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో పర్వతగిరిలోని టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ పాఠశాలలో మంగళవారం బాలల భద్రత మరియు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత డిజిటల్ యుగంలో పిల్లలు సైబర్ మాధ్యమాలను విస్తృతంగా వినియోగిస్తున్న నేపథ్యంలో వాటి వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరమని తెలిపారు. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వారి ఆన్‌లైన్ కార్యకలాపాలను పర్యవేక్షించాలని అన్నారు. అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకుండా ఉండటం, అపరిచితులతో ఆన్‌లైన్ సంభాషణలు నివారించడం వంటి ప్రాథమిక జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించాలని విద్యార్థులకు సూచించారు. సైబర్ నేరాల నుండి రక్షణ పొందేందుకు ప్రభుత్వ సంస్థలు సూచిస్తున్న మార్గదర్శకాలను పాటించడం ద్వారా భద్రతను మెరుగుపరచవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీబీసీడీవో పుష్పలత, డీఎస్సీడీవో భాగ్యలక్ష్మి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి నారాయణ, డిఎండబ్ల్యూ ఓ రమేష్, సంబంధిత శాఖల అధికారులు, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.






# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



## పట్టణంలో ని.. 24 వార్డులకు చెందిన లబ్ధిదారులకు చెక్కుల అందజేత

వాస్తవం : మందమర్రి

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్మిక ,మైనింగ్ శాఖ మంత్రివర్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి,పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ల ఆదేశానుసారం మందమర్రి పట్టణంలోని 24 వార్డులకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి లక్ష్మణ్, సీనియర్ నాయకులు సోతుకు సుదర్శన్, ఆకారం రమేష్, నేరువట్ల శ్రీనివాస్, ఎండి జమీల్ మంద తిరుమల్ ,ఎర్ర రాజు, సట్ల సంతోష్, రాకం సంతోష్, మాయ తిరుపతి ,సుకూర్ ,జావిద్ ఖాన్, గజ్జెలి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షునిగా ఆరేపల్లి

వాస్తవం : శంకరపట్నం

తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షునిగా ఆరేపల్లి ఓదేలు, ఉపాధ్యక్షులుగా దండు సమ్మయ్య, కలకుంట్ల సాగర్ లను నియామకము చేసి నియామక పత్రాన్ని అందజేసినట్లు తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు క్యాదాసి ప్రభాకర్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ మాట్లాడారు. కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలం తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గజ్జల కాంతం ఆదేశం మేరకు మొలంగూర్ శివారులో గల శ్రీ లక్ష్మీ ప్రసన్న గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో అంబేద్కర్ యువజన సంఘం మండల సమావేశాన్ని నిర్వహించి నూతన సంఘాన్ని సభ్యుల ఏకగ్రీవ తీర్మానంతో, సమావేశంలో నూతన అధ్యక్షునిగా తాడికల్ గ్రామానికి చెందిన ఆరేపల్లి ఓదేలు, ఉపాధ్యక్షులుగా గద్దపాక గ్రామానికి చెందిన కనుకుంట్ల సాగర్, మొలంగూర్ గ్రామానికి చెందిన బీసీ సామాజిక వర్గానికి చెందిన, సీనియర్ జర్నలిస్ట్, శంకరపట్నం ప్రెస్ క్లబ్ ఐజేయు మాజీ అధ్యక్షులు సామాజిక ఉద్యమకర్త, దండు సమ్మయ్య లను నియమించి నియామక పత్రాన్ని అందజేసినట్లు జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ఓదేలు, ఉపాధ్యక్షులు సమ్మయ్య, సాగర్ తమ నియామకానికి కృషిచేసిన తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులకు మండల నాయకులకు ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక వర్గం నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు దాసారపు భద్రయ్య, రామగిరి రాములు, కనకం సూరయ్య, బండారి స్వప్న తిరుపతి, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప ప్రధాన కార్యదర్శులు బొజ్జ రవి, మైసాని మనోహర్, మైనాల నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు తప్పట్ల అంజయ్య, అధికార ప్రతినిధి గడ్డం నాగరాజు, జిల్లా, మండల సీనియర్ నాయకులు కిష్టయ్య, సతీష్, శ్రీనివాస్, నరసయ్య శంకర్, భాస్కర్, నాగయ్య, చంద్రమౌళి, శ్రీనివాస్, సమ్మయ్య, సంపత్, సామి, రవి, రాజ్ కుమార్, మహేష్ వివిధ గ్రామాల అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# లక్నో బోర్డు డైరెక్టర్‌గా ఎన్నికైన కోడూరు రవీందరావుకు శాలువాతో సత్కారం



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

లక్నో బోర్డు డైరెక్టర్‌గా ఎన్నికైన కోడూరు రవీందరావును ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ, కోడూరు రవీందరావు అనేక పదవుల్లో పని చేస్తూ జిల్లాల అభివృద్ధికి కృషి చేశారని, ముఖ్యంగా బ్యాంకు అభివృద్ధి మరియు లాభాల పెంపులో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ రఫీ, కోలాబాపురెడ్డి, మాజీ సర్పంచ్ మలావత్ జోహార్లు, మోహన్ రెడ్డి, కేడీసీ బ్యాంక్ మేనేజర్ దామోదర్, కొత్త అరుణ్, లింగాల సందీప్, గంట కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# చెత్త బుట్టల పంపిణీలో అవకతవకల ఆరోపణలు

## రూ.15 లక్షల వ్యయంతో పంపిణీ అస్తవ్యస్థంగా జరిగిందని ఫిర్యాదు

## బీఆర్ఎస్ అనుచరులకే ప్రాధాన్యం ఇచ్చారంటూ ఆరోపణ

## కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

చెత్త బుట్టల పంపిణీని పారదర్శకంగా నిర్వహించకుండా కొంతమందికే పరిమితం చేశారు అంటూ మున్సిపల్ కమిషనర్‌కు కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలో చెత్త బుట్టల పంపిణీలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. గత పాలకవర్గం రూ. 10 లక్షలు, ప్రస్తుత పాలకవర్గం మరో రూ. 5 లక్షలు మంజూరు చేయడంతో మొత్తం రూ. 15 లక్షల వ్యయంతో చెత్త బుట్టల పంపిణీ చేపట్టాల్సి ఉండగా, అన్ని వార్డుల్లో సమానంగా పంపిణీ జరగలేదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా ఉన్న వారికే చెత్త బుట్టలు అందించారని, పార్టీ కార్యకర్తలే వాటిని పంచుకున్నారని విమర్శించారు. మిగిలిన వార్డు ప్రజలు, అద్దెదారులు కూడా చెత్త బుట్టలు పొందేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరారు. అందరికీ సమానంగా పంపిణీ జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల పట్టణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అన్ని వార్డుల్లో పరిశుభ్రత పనులు చేపట్టాల్సి ఉండగా, కొన్ని చోట్ల మాత్రమే శుభ్రపరిచే పనులు జరిగాయని ఆరోపించారు. ప్రతి ఇంటి వద్ద పరిశుభ్రత చర్యలు చేపట్టాలని కోరారు. ఈ అంశంపై సమావేశం ఏర్పాటు చేసి తగిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.



# క్రైస్తవ మతాన్ని స్వీకరించిన ఎస్సీలకు

# ఆ హోదా దక్కదు

- హిందూ, సిక్కు, బౌద్ధ మతాలకు చెందిన దళితులు మాత్రమే షెడ్యూల్ కులాల కింద హోదా పొందేందుకు అర్హులు
- ఈ మూడు మతాలు కాకుండా మరో మతానికి మారితే ఎస్సీలకు ఆ హోదా ఉండదు
- దళిత వ్యక్తి ఎవరైనా క్రైస్తవ మతాన్ని స్వీకరిస్తే, అప్పుడు అది ఎస్సీ-ఎస్టీ చట్టాన్ని ఉల్లంఘించడమే
- సుప్రీంకోర్టు కీలక తీర్పు వెల్లడి

**కులం హోదా అంశంలో మంగళవారం సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించింది. హిందూ, సిక్కు బౌద్ధ మతాలకు చెందిన దళితులు మాత్రమే షెడ్యూల్ కులాల కింద హోదా పొందేందుకు అర్హులని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ మూడు మతాలు కాకుండా మరో మతానికి మారితే ఎస్సీలకు ఆ హోదా ఉండదని కోర్టు పేర్కొన్నది. క్రైస్తవ మతాన్ని స్వీకరించిన వారికి షెడ్యూల్ కులాల హోదా దక్కదని కోర్టు స్పష్టం చేసింది. అంటే ఓ దళిత వ్యక్తి ఎవరైనా క్రైస్తవ మతాన్ని స్వీకరిస్తే, అప్పుడు అది ఎస్సీ-ఎస్టీ చట్టాన్ని ఉల్లంఘించడమే అవుతుందని సుప్రీం పేర్కొన్నది.**



**న్యూఢిల్లీ:** కులం హోదా అంశంలో మంగళవారం సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించింది. హిందూ, సిక్కు, బౌద్ధ మతాలకు చెందిన దళితులు మాత్రమే షెడ్యూల్ కులాల కింద హోదా పొందేందుకు అర్హులని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ మూడు మతాలు కాకుండా మరో మతానికి మారితే ఎస్సీలకు ఆ హోదా ఉండదని కోర్టు పేర్కొన్నది. క్రైస్తవ మతాన్ని స్వీకరించిన వారికి షెడ్యూల్ కులాల హోదా దక్కదని కోర్టు స్పష్టం చేసింది. అంటే ఓ దళిత వ్యక్తి ఎవరైనా క్రైస్తవ మతాన్ని స్వీకరిస్తే, అప్పుడు అది ఎస్సీ-ఎస్టీ చట్టాన్ని ఉల్లంఘించడమే అవుతుందని సుప్రీం పేర్కొన్నది. జస్టిస్ పీకే మిశ్రా, మన్మోహన్‌తో కూడిన ధర్మాసనం ఓ కేసులో ఆ ఆదేశాలు ఇచ్చింది. హిందూ, సిక్కు, బౌద్ధ మతాలకు కాకుండా మరో మతానికి మారితే , వారు ఎస్సీ హోదాను కోల్పోతారని కోర్టు చెప్పింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పాస్టర్ చింతాడ ఆనంద్ దాఖలు చేసిన పిటీషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టి ఈ ఆదేశా లు ఇచ్చింది. మే 2025లో ఏపీ హైకోర్టు ఈ కేసులో తీర్పును వెలువరించింది. అక్కాల రామిరెడ్డి అనే వ్యక్తి నుంచి కుల వివక్షణ ఆరోపణలు ఎదుర్కొన్నట్లు ఆనంద్ తన పిటీషన్‌లో పేర్కొన్నాడు. ఎస్సీ-ఎస్టీ చట్టం కింద ఆ పాస్టర్ ఫిర్యాదు నమోదు చేశాడు. అతని ఫిర్యాదు ప్రకారం పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే ఆ కేసును కొట్టివేయాలని కోరుతూ రామిరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఆనంద్ అనే వ్యక్తి క్రైస్తవ మతాన్ని స్వీకరించడం వల్ల ఎస్సీ హోదాను కోల్పోయాడని, అందుకే ఆ ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తున్నట్లు జస్టిస్ ఎన్ హరినాథ్ తన తీర్పులో పేర్కొన్నారు. క్రైస్తవాన్ని ప్రచారం చేస్తున్న దళిత వ్యక్తి.. ఎస్సీ-ఎస్టీ చట్టం కింద న్యాయం పొందలేడని కోర్టు చెప్పింది.క్రైస్తవ మతానికి మారడం వల్ల ఆనంద్ వద్ద ఉన్న ఎస్సీ సర్టిఫికేట్ పనికిరాదు అని కోర్టు తెలిపింది. దీంతో హైకోర్టు తీర్పును తప్పుపడుతూ ఆనంద్ సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. అయితే హైకోర్టు తీర్పును సమర్థిస్తూ మంగళవారం సుప్రీం తీర్పును ఇచ్చింది.

# లోక్‌సభ సీట్ల పెంపు..

**543 ఎంపీ సీట్లు 2029లో 816 సీట్లుగా**

**సవరణ బిల్లు త్వరలోనే పార్లమెంట్‌లోకి ప్రవేశం**

**ఢిల్లీ:** త్వరలో అన్ని రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలను, అలాగే పార్లమెంట్ స్థానాలను కేంద్రం పెంచబోతున్న సంగతి తెలిసిందే. అటు అసెంబ్లీలలో, ఇటు పార్లమెంట్‌లో 50 శాతం సీట్లను కేంద్రం పెంచబోతుంది. అలాగే, 2029 ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ కోటాను కూడా అమలు చేయనున్నారు. ఇక ప్రస్తుతం లోక్‌సభలో ఉన్న 543 ఎంపీ సీట్లు 816 సీట్లుగా మారుతాయి. తెలంగాణ అసెంబ్లీకి సంబంధించి 119 స్థానాలుండగా, ఈ సంఖ్య 2029లో 179కి చేరుతుంది.అలాగే తెలంగాణలో ప్రస్తుతం 17 ఎంపీ స్థానాలుండగా, వీటి సంఖ్య 26కు చేరనుంది. ఎంపీ సీట్లకు సంబంధించి ఏ రాష్ట్రానికి ఎన్ని స్థానాలు దక్కుతాయో చూద్దాం. యూపీలో ప్రస్తుతం ఉన్న 80 ఎంపీ సీట్లు 120కి, మహారాష్ట్రలో 48 నుంచి 72కు, పశ్చిమ బెంగాల్‌లో 42 నుంచి 63కు, బిహార్‌లో 40 నుంచి 60కి, మధ్యప్రదేశ్‌లో 29 నుంచి 44కు, రాజస్థాన్‌లో 25 నుంచి 38కి, గుజరాత్‌లో 26 నుంచి 39కి, ఒడిశాలో 21 నుంచి 32కి, ఝార్ఖండ్‌లో 14 నుంచి 21కి, అసోంలో 14 నుంచి 21కి, పంజాబ్‌లో 14 నుంచి 21కి, ఛత్తీస్‌గడ్‌లో 11 నుంచి 17కు, హరియాణాలో 10 నుంచి 15కు, ఢిల్లీలో 7 నుంచి 11కు, జమ్మూ-కాశ్మీర్‌లో 5 నుంచి 8కి, ఉత్తరాఖండ్‌లో 5 నుంచి 8కి సీట్లు, హిమాచల్ ప్రదేశ్‌లో 4 నుంచి 6కు, గోవాలో 2 నుంచి 3 సీట్లకు పెరగనుండగా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, మిజోరం, మణిపూర్, త్రిపుర, మేఘాలయ రాష్ట్రాలు అన్నింట్లో రెండేసి సీట్లుండగా, ఇప్పుడు 3 సీట్లు అవుతాయి. అంటే కేంద్ర పాలిత ప్రాంతాలు, చిన్న రాష్ట్రాల్లో ఇప్పటి దాకా 20 ఎంపీ సీట్లుండగా, ఇకపై 30 సీట్లు అవుతాయి.ఇక దక్షిణాది రాష్ట్రాలకు సంబంధించి తెలంగాణలో 17 నుంచి 26కు, తమిళనాడులో 39 సీట్లుండగా 59కి, కర్ణాటకలో 28 సీట్లుండగా 42కు, ఏపీలో 25 సీట్ల నుంచి 38కి, కేరళలో 20 నుంచి 30కి పెరుగుతాయి. అలాగే నిబంధనల ప్రకారం రిజర్వేషన్లు కూడా వర్తిస్తాయి. ఇప్పటివరకు లోక్‌సభలో 84 ఎస్సీ రిజర్వుడ్ సీట్లుండగా వీటి సంఖ్య 126కు పెరగనుంది. అలాగే, 47 ఎస్టీ సీట్లుండగా, 70 సీట్లకు పెరగనుంది. 2011 నాటి జనాభా లెక్కలను ఆధారంగా తీసుకుని సీట్ల సంఖ్యను కేంద్రం పెంచబోతుంది. దీనికి సంబంధించిన సవరణ బిల్లును కేంద్ర త్వరలోనే పార్లమెంట్‌లో ప్రవేశబెట్టబోతుంది.



# ప్రధానమంత్రి మోదీకి ట్రంప్ ఫోన్

న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారంనాడు ఫోన్ చేశారు. పశ్చిమాసియాలో కొనసాగుతున్న పరిస్థితులు, హోర్ముజ్ జలసంధి తెరిపించాల్సిన అవసరంపై ఇరువురు నేతలు చర్చించారు. భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ ఈ విషయాన్ని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో వెల్లడించారు. 'అధ్యక్షుడు ట్రంప్ ఇప్పుడే ప్రధాని మోదీతో మాట్లాడారు. హోర్ముజ్ జలసంధిని తెరిపించాల్సిన అవసరంతో పాటు పశ్చిమాసియాలో పరిస్థితిపై ఉభయులూ చర్చించారు' అని సెర్గియో గోర్ ఆ ప్రకటనలో తెలిపారు.ఇరాన్ విద్యుత్ కేంద్రాలు, ఇంధన మౌలిక సదుపాయాలపై ఐదు రోజులపాటు దాడులు నిలిపివేస్తున్నట్టు ట్రంప్ సోమవారంనాడు సంచలన ప్రకటన చేశారు. రెండ్రోజులుగా ఇరాన్‌తో జరుపుతున్న చర్చలు ఫలప్రదంగా సాగుతుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అయితే అమెరికాతో చర్చలను ఇరాన్ కొట్టివేసింది. ఈ నేపథ్యంలో ట్రంప్ ప్రధాని మోదీకి ఫోన్ చేసి మాట్లాడటం ప్రాధాన్యం సంతరించుకుంది.

**పశ్చిమాసియా పరిస్థితులపై చర్చించాం : మోదీ**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో ఫోనులో సంభాషించినట్టు ప్రధానమంత్రి మోదీ ట్వీట్ చేశారు. పశ్చిమాసియాలో పరిస్థితులపై తమ మధ్య ఉపయోగకరమైన చర్చ జరిగిందన్నారు. వీలైనంత త్వరలో ఉద్రికతలు తొలగేందుకు, శాంతి పునరుద్ధరణకు భారత్ మద్దతు ఉంటుందని తాను స్పష్టం చేసినట్టు పేర్కొన్నారు. హోర్ముజ్ జలసంధి తెరవడం, రక్షణ కల్పించడం, అందరికీ అందుబాటులోకి తేవడం యావత్ ప్రపంచానికి అవసరమని పేర్కొన్నారు.





## పీజీ మెడికల్ సీట్లపై

# సుప్రీంకోర్టు షాక్

**కౌన్సిలింగ్ గడువును పొడిగించే ప్రసక్తే లేదు**

**స్పష్టం చేసిన అత్యున్నత న్యాయస్థానం**

**ఇప్పటికే ఏడు రౌండ్ల కౌన్సెలింగ్**

**ఇంతకంటే ఎక్కువ రౌండ్లు నిర్వహించడం సాధ్యం కాదు**

**కౌన్సెలింగ్ ప్రక్రియను నిరంతరాయంగా కొనసాగిస్తే విద్యా క్యాలెండర్ దెబ్బతింటుంది**

**ఇది వైద్య విద్య నాణ్యతపై ప్రభావం చూపుతుంది**

**ప్రతి సంవత్సరం కొన్ని సీట్లు మిగిలిపోవడం సహజమే**

**ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో అధిక ఫీజుల కారణంగా సీట్లు మిగిలిపోతాయి**

**హైదరాబాద్, మార్చి 24 :** తెలుగు రాష్ట్రాల్లోని పీజీ వైద్య విద్యార్థులకు, ముఖ్యంగా మేనేజ్‌మెంట్ కోటా సీట్ల కోసం ఎదురుచూస్తున్న వారికి సుప్రీంకోర్టు తీర్పు పెద్ద షాక్‌గా మారింది. పీజీ వైద్య సీట్ల భర్తీకి సంబంధించి కౌన్సిలింగ్ గడువును పొడిగించే ప్రసక్తే లేదని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తెలుగు రాష్ట్రాల్లో మిగిలిపోయిన పీజీ వైద్య సీట్ల భర్తీ కోసం కౌన్సెలింగ్ గడువును పొడిగించాలని దాఖలైన పిటిషన్లను జస్టిస్ పీఎస్. నరసింహ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. నేషనల్ మెడికల్ కమిషన్ వాదనలతో ఏకీభవిస్తూ కోర్టు ఈ కీలక నిర్ణయం తీసుకుంది.ఇప్పటికే ఏడు రౌండ్ల కౌన్సెలింగ్ నిర్వహించామని, ఇంతకంటే ఎక్కువ రౌండ్లు నిర్వహించడం సాధ్యం కాదని న్యాయస్థానం తేల్చిచెప్పింది. కౌన్సెలింగ్ ప్రక్రియను నిరంతరాయంగా కొనసాగిస్తే విద్యా క్యాలెండర్ దెబ్బతింటుందని, ఇది వైద్య విద్య నాణ్యతపై ప్రభావం చూపుతుందని ధర్మాసనం అభిప్రాయపడింది. ప్రతి సంవత్సరం కొన్ని సీట్లు మిగిలిపోవడం సహజమేనని, ముఖ్యంగా ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో అధిక ఫీజుల కారణంగా సీట్లు మిగిలిపోతాయని న్యాయస్థానం వ్యాఖ్యానించింది.ఈ కేసులో ఎన్ఎంసీ తన నివేదికను సమర్పిస్తూ కౌన్సెలింగ్ పొడిగింపును తీవ్రంగా వ్యతిరేకించింది. మిగిలిపోయిన సీట్లలో అత్యధికం ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు చెందినవేనని, ప్రభుత్వ సీట్లు దాదాపు భర్తీ అయ్యాయని వివరించింది. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పుల ప్రకారం, నిర్దేశించిన తేదీ దాటిన తర్వాత అడ్మిషన్లు చేపట్టడం నిబంధనలకు విరుద్ధమ ని స్పష్టం చేసింది. ఈ తీర్పుతో సీటు వస్తుందని ఆశపడిన వందలాది మంది విద్యార్థులు ఈ విద్యా సంవత్సరానికి అవకాశం కోల్పోయారు.

# వీర హనుమాన్ విజయోత్సవ శోభాయాత్రకు విరాళాల వెల్లువ

ఏప్రిల్ 2న శోభాయాత్రను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు

బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో

జోరుగా నిధుల సేకరణ

వైద్యుల నుంచి విశేష స్పందన



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

ఏప్రిల్ 2న నిర్వహించనున్న వీర హనుమాన్ విజయోత్సవ శోభాయాత్రను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో చేపట్టిన నిధుల సేకరణ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఈ నేపథ్యంలో పలువురు ప్రముఖులు ముందుకు వచ్చి విరాళాలు అందజేస్తున్నారు. డాక్టర్ నాగమునయ్య రూ.5,000, డాక్టర్ సురేష్ రెడ్డి రూ.5,000, డాక్టర్ ఆకుల నరేష్ బాబు రూ.15,000, డాక్టర్ నాగేందర్ రూ.10,000 విరాళంగా అందించారు. ఈ సందర్భంగా బజరంగ్ దళ్ నాయకులు మాట్లాడుతూ ప్రతి ఏడాది నిర్వహించే ఈ శోభాయాత్రను ఈసారి మరింత వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విరాళదాతలకు కృతజ్ఞతలు తెలుపుతూ, శోభాయాత్రలో పాల్గొని ఆధ్యాత్మిక ఉత్సవాన్ని విజయవంతం చేయాలని ఆహ్వానించారు.

రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠకాదరణ పొందిన వాస్తవం డిజిటల్ పత్రిక ఆర్ఎన్ఐ అనుమతులున్న జనోదయ ప్రింట్ పత్రికలకు
రాజకీయ, ఆర్థిక,సామాజిక,సాహిత్య వ్యాసాలతోపాటు ఇతర వార్తల కవరేజీ సమాచారాన్ని పంపడానికి
ఆహ్వానం
8074124190
9618616110




మానసాని కృష్ణా రెడ్డి
వాస్తవం,జనోదయ
తెలుగు దినపత్రికల
ప్రధాన సంపాదకులు
Manasani Krishna Reddy




జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190



# చే జారుతోంది

## వలసవాదులతో అసలైన కాంగ్రెస్ ఆగం

- కనుమరుగవుతోన్న కాంగ్రెస్‌వాదం
- వలసవాదానికే పెద్ద పీట
- వేం నరేందర్ రెడ్డికి ఉన్న అర్హత ఏంటి?
- ఆయన ఏ పార్టీ నుంచి వచ్చిండు?
- రాజ్యసభ్యత్వం ఎందుకు?
- జీవన్ రెడ్డికి లేని అర్హత ఏంటి?
- 45 యేండ్లు కాంగ్రెస్‌లో ఉండటమే పాపమా?
- ఒక్క జీవన్ రెడ్డే కాదు..లక్షలాది మంది
- నిఖార్సయిన నేతలు,కార్యకర్తలది ఇదే పరిస్థితి
- కొంప ముంచనున్న ఫిరాయింపుల పర్వం
- అధిష్టానం మేల్కోకపోతే ఆగమే
- మళ్ళీ నేనే సీఎం అంటే ఎలా?
- గెలుపు మంత్రం ఏదైనా రేవంత్‌లో ఉందా?
- ఉంటే గడిచిన ఎన్నికల్లో మల్కాజిగిరి
- పార్లమెంట్ పరిధిలో ఒక్కరు గెలవలేదెందుకు?



నిజమైన కాంగ్రెస్ వాదులు,నేతలకు మొండిచేయి

ఫిరాయింపుదార్లకే పట్టం

రగిలిపోతున్న సొంత పార్టీ నేతలు

- జీవన్ రెడ్డి దారెటో?
- నేడే కాంగ్రెస్‌కు రాం..రాం
- కారెక్కుడా? కమలాన్ని పట్టుడా?




**మంత్రివర్గంలో కొన్ని బెర్తులు ఖాళీగా ఉన్నాయి.ముఖ్యమైన కార్పొరేషన్ పదవులు ఖాళీగా ఉన్నాయి.అయినా జీవన్‌రెడ్డి వంటివారు గుర్తింపులో లేకుండా పోయారు.ఇదంతా ఒక్క జీవన్ రెడ్డికే పరిమితం కాదు. పార్టీకోసం వ్యయప్రయాసలకోర్చి పార్టీని అధికారంలోకి తీసుకరావడంలో కృషి చేసిన ఎందరో నేతలు,కార్యకర్తలు ఉన్నారు.అలాంటి వారందరిది ఇదే పరిస్థితి. పదవుల సంగతి ఎలా ఉన్నా నియోజకవర్గాల్లో ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికే పదవులు,గౌరవం దక్కుతున్నాయని అసలైన కాంగ్రెస్ వాదులు రగిలిపోతున్నారు.అధికారం ఎక్కడ ఉంటే అటువైపు కండువాలు మార్చే నేతలకే ఈ ప్రభుత్వంలో కూడా పెద్దపీట వేస్తున్నారనే వాదం కాంగ్రెస్ నేతలు,కార్యకర్తల్లో బలంగా పోయింది.ఈ పరిస్థితి ఇలానే కొనసాగితే వచ్చే ఎన్నికల్లో పార్టీకి దారుణ పరాభవం తప్పదనేది గత రాజకీయ పరిణామాలు చెబుతున్నాయి.**

కాంగ్రెస్ పార్టీలో విధేయతకే పట్టం కడతారు.పార్టీ జెండానే నమ్ముకున్నవారికి గెలుపోటముల సంగతి పక్కనపెట్టి వారికి పార్టీలో ప్రాధాన్యత ఇస్తారు. పదేపదే ఓటమి చెందినా పార్టీనే నమ్ముకున్నారని టికెట్లను కట్టబెడతారు.కాంగ్రెస్ జెండా ఎత్తినోళ్లు ఎన్ని అవాంతరాలెదురైనా కష్టనష్టాలకోర్చి రాజకీయాలు చేస్తూనే ఉంటారు.అంత పెద్ద తెలంగాణోద్యమం ఉధృతంగా నడిచిన వేళ ఎందరో పార్టీని వీడినా లక్షలాది కార్యకర్తలు, నేతలు కాంగ్రెస్ జెండా దించనేలేదు.తెలంగాణ ఉద్యమ సమయంలో ఎన్ని అవమానాలు ఎదుర్కొన్నా.. అనంతరం బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఎన్ని కష్టనష్టాలు చవిచూసినా వారు ఎక్కడా అదరలేదు. కాంగ్రెస్ జెండా మీద అభిమానాన్ని చెక్కుచెదరనీయలేదు.ఈ విధానమే కాంగ్రెస్ బలం..బలహీనత. బలం అంటే పూర్తిగా మోడువారినా మళ్లీ చిగురించే గుణం కాంగ్రెస్‌ది.ఇక గెలుపు గుర్రాలను చూడకుండా విధేయత,కాంగ్రెస్ వాదులకే పెద్ద ఎత్తున పట్టం కట్టడం అనేది ఆ పార్టీ బలహీనత అంటారు. అయితే ఇదంతా గతమనే వాదనలు విన్పిస్తున్నాయి.అసలు ఇప్పుడు పార్టీలో కాంగ్రెస్ వాదమే లేదని ఉన్నదల్లా వలసవాదమే అనే విమర్శలు వస్తున్నాయి. పదేండ్ల బీఆర్ఎస్ పాలనా కాలంలో ప్రజాసమస్యల మీద నియోజకవర్గాల్లో గట్టిగా కొట్లాడిన నేతలకి తీరా టికెట్ల కేటాయింపు సమయంలో మొండిచేయే ఎదురైంది.అయినా వారు పార్టీ మీద అభిమానంతో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంతోషం అని పార్టీ పార్టీ టికెట్లను కేటాయించిన అభ్యర్థులు గెలుపులో సహకరించారు.అయితే కేసీఆర్ పదేండ్ల పాలన మీద వ్యతిరేకతతోనో లేక కాంగ్రెస్ మీద అభిమానంతోనే తెలంగాణలో గడిచిన ఎన్నికల్లో కాంగ్రెస్ విజయఢంకా మోగించిన సంగతి తెల్సిందే.తెలంగాణలో సుదీర్ఘకాలం తర్వాత కాంగ్రెస్ సర్కార్ కొలువుదీరింది.కాంగ్రెస్ సర్కార్ ఏర్పడిన తర్వాత నిజమైన కాంగ్రెస్ నేతలకు నామినేటెడ్ పదవుల్లో న్యాయం జరుగుతుందని ఆశించారు.అయితే ఆ ఆశలు నెరవేరలేదు.ఇక డీసీసీ పదవుల్లోనైనా న్యాయం జరుగుతుందని ఆశించినవారికి మొండిచేయే ఎదురైంది. ప్రభుత్వాన్ని నడపడానికి సరియైన సంఖ్యా బలం ఉన్నా బీఆర్ఎస్ గుర్తు మీద గెలుపొందిన ఎమ్మెల్యేలకు పార్టీ కండువాలను కప్పి ఫిరాయింపులకు గేట్లు బార్లా తీయడంతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ వాదం కనుమరుగై వలసవాదం మొదలయిందనే సంకేతాలు వెలువడ్డాయి. ఫిరాయింపులకి వ్యతిరేకంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పోరాడుతుంటే అందుకు భిన్నంగా రాష్ట్రంలో పరిస్థితి ఉండటం గమనార్హం.ఈ ఫిరాయింపుల నేతలతో నియోజకవర్గాల్లో పార్టీకి సుదీర్ఘ కాలంలో ఇబ్బంది ఉంటుందని పలువురు హెచ్చరించినా ఆ హెచ్చరికలు బేఖాతర్ చేయడంతో పార్టీలో ముసలం ఆనాడే మొదలయింది.దాని పర్యవసానమే ఇప్పుడు సీనియర్ నేత సుదీర్ఘకాలం కాంగ్రెస్‌తో అనుబంధం ఉన్న టి.జీవన్‌రెడ్డి ఎపిసోడ్.ఒక జీవన్‌రెడ్డి పార్టీని వీడినంత మాత్రాన ఇప్పటికిప్పుడు ప్రభుత్వానికి నష్టం ఏం ఉండకపోవచ్చు..కానీ దాని ప్రభావం మాత్రం వచ్చే ఎన్నికల్లో తప్పక ఉంటుంది.పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,కొండా సురేఖ,గడ్డం వివేక్,ఈటల రాజేందర్ వంటి నేతలను వదులుకుని నాడు కేసీఆర్ భారీ మూల్యమే చెల్లించుకున్నారు.ఇప్పుడు జీవన్‌రెడ్డితో మొదలయిన ఈ అసమ్మతి ఎవరితో ముగుస్తుందో తెలియదు.ఎన్నికలు దగ్గర పడే కొద్ది అసమ్మతి రాగాలు ఒక్కొక్కటిగా బయటపడుతూనే ఉంటాయి. సరిదిద్దుకునే అవకాశం కూడా ఉండదు.ఇదంతా రాజకీయాల్లో సహజ పరిణామమే.అయితే సరిదిద్దుకునే అవకాశం ఉన్నప్పుడు నిర్లక్ష్యం వహిస్తే అది భారీ మూల్యానికి కారణంగా మారుతుంది.ఇప్పుడు సీనియర్ నేత టి.జీవన్‌రెడ్డి విషయంలో పార్టీ సరిదిద్దుకునే అవకాశం ఉండే.తనకు సమస్య ఉన్నదని ఆయన పదేపదే హెచ్చరిస్తున్నా ఆయన గోడును పట్టించుకున్న దాఖలాలు లేవు.తీరా ఇప్పుడు సమస్య నెత్తిమీదకు వచ్చిన తర్వాత మంత్రులు, టీపీసీసీ చీఫ్‌లు, ఏఐసీసీ దూతలు ఎందరొచ్చినా ఫలితం శూన్యం.ఎందుకంటే ఇప్పటికే తాను పార్టీలో ఉండబోనని జీవన్‌రెడ్డి వంటి నేత ప్రకటించిన తర్వాత ఆయన నిర్ణయం ఎలా మార్చుకుంటారు? ఆయన నుంచి ఆ ప్రకటన రాకమునుపే దిద్దుబాటు చర్యలకు ఉపక్రమిస్తే ప్రయోజనం ఉండేది.ఇక్కడ అలా జరగకుండా జీవన్‌రెడ్డి కన్నా ఫిరాయింపు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వైపే మొగ్గు చూపడం గమనార్హం.సుదీర్ఘ కాలం కాంగ్రెస్‌కి నాయకత్వం వహించిన నిఖార్సయిన కాంగ్రెస్ వాది జీవన్‌రెడ్డిని కాదని వలస వాదం బలం అనుకున్నారన్నది స్పష్టం. ఇక్కడ జీవన్ రెడ్డి ఇబ్బందిపడుతున్న అంశం తనకి పదవిలో న్యాయం చేయలేదన్నది అసలైన కారణం కావచ్చు.ఇదే కారణమైనప్పుడు మరి జీవన్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ న్యాయం ఎందుకు చేయలేకపోయింది? టీపీసీసీ చీఫ్‌గా ఉన్న రేవంత్ రెడ్డికి సీఎం పదవి, సీఎల్పీ నేతగా ఉన్న మల్లు భట్టి విక్రమార్కకు డిప్యూటీ సీఎం పదవి ఇచ్చి న్యాయం చేసినప్పుడు తను శాసన మండలిలో నేతగా ఉన్నవిషయాన్ని మరచి తనకెందుకు న్యాయం చేయలేదని ఆయన ప్రశ్నిస్తున్నారు.ఈ ప్రశ్నలో న్యాయం ఉంది.పార్టీ అధికారంలోకి వచ్చి రెండేండ్లు పూర్తయింది.ఈ రెండేండ్లలో జీవన్‌రెడ్డికి ఏదో రకంగా న్యాయం చేసి ఉండే అవకాశం లేకపోలేదు.అయితే ఈ న్యాయాలు,హామీలు ఏవీ పనికిరాకుండా పోయాయి.అంతెందుకు జీవన్‌రెడ్డి కన్నా ఇతర పార్టీ నుంచి వచ్చిన వేం నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కోసం ఏం త్యాగం చేశారని ఆయనని రాజ్యసభకు ఎంపిక చేశారు.ఇప్పటికే ఆయనకు సీఎం సలహాదారుగా కీలక పదవి ఉంది. అయినా ఆయనలో ఏం గొప్పతనం చూశారో ఏమో కానీ ఇంకో పదవి కట్టబెట్టారు. మంత్రివర్గంలో కొన్ని బెర్తులు ఖాళీగా ఉన్నాయి. ముఖ్యమైన కార్పొరేషన్ పదవులు ఖాళీగా ఉన్నాయి.అయినా జీవన్‌రెడ్డి వంటివారు గుర్తింపులో లేకుండా పోయారు.ఇదంతా ఒక్క జీవన్ రెడ్డికే పరిమితం కాదు.పార్టీకోసం వ్యయప్రయాసలకోర్చి పార్టీని అధికారంలోకి తీసుకరావడంలో కృషి చేసిన ఎందరో నేతలు, కార్యకర్తలు ఉన్నారు.అలాంటి వారందరిది ఇదే పరిస్థితి.పదవుల సంగతి ఎలా ఉన్నా నియోజకవర్గాల్లో ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికే పదవులు,గౌరవం దక్కుతున్నాయని అసలైన కాంగ్రెస్ వాదులు రగిలిపోతున్నారు.అధికారం ఎక్కడ ఉంటే అటువైపు కండువాలు మార్చే నేతలకే ఈ ప్రభుత్వంలో కూడా పెద్దపీట వేస్తున్నారనే వాదం కాంగ్రెస్ నేతలు,కార్యకర్తల్లో బలంగా పోయింది.ఈ పరిస్థితి ఇలానే కొనసాగితే వచ్చే ఎన్నికల్లో పార్టీకి దారుణ పరాభవం తప్పదనేది గత రాజకీయ పరిణామాలు చెబుతున్నాయి.

ఇప్పుడు కాంగ్రెస్ వాదం కనుమరుగై వలసవాదమే నడుస్తోందనే చర్చ జోరుగా ఉంది. అసెంబ్లీ సీట్ల కేటాయింపుల నుంచి మంత్రివర్గ కూర్పులో కూడా ఫిరాయింపుదార్లకే ప్రాధాన్యం ఇవ్వడం అనంతరం కార్పొరేషన్ పదవులతోపాటు ఇతర పదవుల పంపకంలో కూడా నిజమైన కాంగ్రెస్ వాదులకు అన్యాయం జరిగితే జీవన్ రెడ్డిలా పార్టీకి రాం రాం చెప్పేవారి పరంపర షురువు కావచ్చు.ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ సంగతి అటుంచితే స్వంత పార్టీ నేతలు,కార్యకర్తలే పార్టీని దారుణంగా ఓడించే సూచనలు స్పష్టంగా కన్పిస్తున్నాయి.వచ్చే ఎన్నికల్లో గెలుపొందేది మేమే..నేనే మళ్లీ సీఎం అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రసంగాలు విడ్డూరంగా ఉన్నాయి. స్వంత పార్టీ నేతలు,కార్యకర్తలకు న్యాయం చేయలేనప్పుడు ఇక పార్టీ మళ్ళీ అధికారంలోకి ఎలా వస్తుందో ఆయనకే తెలియాలి.లాబీయింగ్‌లతో పదవులు, పనులు అవుతాయి కావచ్చు కానీ కార్యకర్తలు, నేతల బలం లేకపోతే ఏ రాజకీయ పార్టీ గెలవడం అసాధ్యం.అయినా సీఎం రేవంత్ పదేపదే తొక్కుకుంటూ వచ్చా..మళ్ళీ బరాబర్ తొక్కుతా నేనే సీఎం..మీరెట్లా గెలుస్తారా? చూస్తా? ఎవరడ్డొస్తారో చూస్తా? ఇదే నా సవాల్ అంటూ అసెంబ్లీ సాక్షిగా మితిమీరిన అతి విశ్వాసంగా మాట్లాడటం ఆశ్చర్యంగా ఉంది.అసలు గడిచిన ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్‌ని రేవంత్ వల్లే అధికారంలోకి వచ్చిందని రేవంత్ రెడ్డి అనుకుంటున్నారా? ఆ ఎన్నికల్లో ఆయన ఏదైనా గెలుపు మంత్రం వాడారా? అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఆ మంత్రం తన దగ్గర ఉంది కాబట్టే వచ్చే ఎన్నికల్లో మీరెట్లా గెలుస్తారో చూస్తా? ఎవరడ్డొస్తారో చూస్తా? అంటూ కోట్లాది ఓటర్ల అభిప్రాయాన్ని తనే మార్చగలననే విశ్వాసాన్ని చూపిస్తున్నారని అనుకోవచ్చు. వాస్తవానికి సీఎం రేవంత్ రెడ్డికి మాటలు ఎక్కువ..చేతలు తక్కువ అనే అభిప్రాయం ఉంది.గడిచిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎవరు అధ్యక్షులుగా ఉన్నా అధికారం దక్కేది.పదేండ్ల కేసీఆర్ స్వీయ తప్పిదాల పాలనతో పాటు కాంగ్రెస్‌లో స్వంతంగా గెలవగలిగే అభ్యర్థులు ఉండటం కలిసొచ్చింది.నిజానికి అప్పటి మల్కాజిగిరి ఎంపీగా ఉన్న రేవంత్‌రెడ్డి తన పార్లమెంట్ పరిధిలో ఒక్క ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించుకోలేకపోయారు.మల్లు భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,గడ్డం వివేక్ ,కొండా సురేఖ,కోమటిరెడ్డి బ్రదర్స్ వంటి నేతల గెలుపు రేవంత్ వల్లే సాధ్యమైందని చెప్పడం సత్యదూరమే అవుతుంది.గెలుపు మంత్రమే తన దగ్గర ఉన్నప్పుడు కామారెడ్డిలో రేవంత్ ఒక సాధారణ నేత చేతిలో ఎలా పరాజయంపాలయ్యారనే ప్రశ్నకు సమాధానం దొరకుతుందా? మరి ఇవన్నీ మరచి నేనే సీఎం..ఎవరు అడ్డొస్తారా చూస్తా? అంటూ విపరీత వ్యాఖ్యలు చేయడం అతి విశ్వాసమే అవుతుంది తప్ప రాజకీయ పరిణితి కానే కాదు.గెలుపోటముల సంగతి ప్రజలు నిర్ణయిస్తారు.వారికి పాలన పట్ల విశ్వాసం ఏర్పడితే తమ ప్రజాప్రతినిధులు చక్కగా పాలన చేస్తే మళ్లీ పట్టం కడుతారు..అంతే తప్ప సీఎం ప్రసంగాలు ..సవాళ్లతో కార్యం పూర్తి కాదు.ముందుగా పక్క పార్టీల సంగతి తర్వాత స్వంత పార్టీని చక్కదిద్దుకోవాలి? పార్టీలో తన నాయకత్వంపై కార్యకర్తలు, నేతల ఏం అనుకుంటున్నారు? విశ్వాసంగా ఉన్నారా? లేదా? అనే అభిప్రాయాన్ని నిఖార్సుగా తీసుకోవాలి.నిజమైన కార్యకర్తలు,నేతలకు పదవుల్లో ప్రాధాన్యం ఇచ్చి వారిని గౌరవించి వారి భవిష్యత్‌కు భరోసా ఇవ్వాలి.ఆ నమ్మకాన్ని రేవంత్ రెడ్డి నిరూపించుకోవాలి.అదే మళ్ళీ గెలుపునకు దగ్గర దారి.అంతకు మించి ఎన్ని సవాళ్లు..తొడలు కొట్టడాలు చేసినా నిరూపయోగం.సీనియర్ నేత జీవన్ రెడ్డి ఎలాగూ చేజారిపోయారు.ఇలాంటి పరిస్థితే ఇంకెక్కడైనా ఉందో చూసుకోవాలి.సొంత ఇంటిని ముందు చక్కదిద్దుకోవాలి.అదే గెలుపునకు మంత్రం.అది మరచి ఎన్ని విన్యాసాలు చేసినా అది ఉట్టి చేత్తో యుద్ధానికి దిగడమే అవుతుంది.మరి సీఎం రేవంత్ రెడ్డితోపాటు పార్టీ అధిష్టానం పార్టీలో,ప్రభుత్వంలో ఏం జరుగుతుందో తెల్సుకోగలగాలి.చేతికి సరైన వైద్యం చేయాలి.కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటే న్యాయం జరుగుతుందనే భరోసా ఇవ్వగలగాలి.అప్పుడే కొత్త సభ్యత్వాలు,క్యాడర్ పెరుగుతంది..మరి ఆ దిశగా అడుగులుపడతాయో లేదో చూడాలి.

.......................

మానసాని కృష్ణా రెడ్డి

9618616110

8074124190

